
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -269 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం3 ఆగస్టు 2025



# ఇక వ్యవసాయం పండగే

**రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7,000 జమ**

**ఏటా రూ.20,000 ఇస్తామన్న హామీలో భాగంగా తొలి విడత సాయం విడుదల**

**ప్రకాశం జిల్లా, దర్శి మండలం వీరాయపాలెంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం**

**వ్యవసాయానికి సాంకేతికతను జోడించి రైతులకు అండగా**

**ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు**

**అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ధి**

**దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాం**

**అన్నదాత సుఖీభవ పోర్టల్÷-లో ఫిర్యాదులకు అవకాశం**

**‘అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్’ పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**ఒంగోలు,ఆగస్టు 02. ఆంధ్ర ప్రగతి**

ఎన్నికల్లో ఇచ్చిన కీలక హామీని నెరవేర్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేసింది. సూపర్ సిక్స్ పథకాలలో అత్యంత ముఖ్యమైన ‘అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్’ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెం గ్రామంలో పచ్చని పొలాల మధ్య రైతన్నలతో కలిసి ఆయన ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. మిగతాది 2లో...

## షిప్పింగ్, పోర్టులు, రోడ్లతోనే దేశం వేగంగా అభివృద్ధి



**పుష్కలంగా నీరున్నా..నిర్వహణ లేదు**

**అందుకే రాష్ట్రాలమధ్య జల వివాదాలు**

**ఏటా వృథాగా పోతున్న వేల టీఎంసీల గోదావరి నీరు**

**రూ.5,233 కోట్ల రహదారులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**మంగళగిరి వేదికగా పలు కార్యక్రమాలకు గడ్కరీ శ్రీకారం**

అమరావతి,**ఆగస్టు 02.ఆంధ్ర ప్రగతి**

మనదేశంలో నీటి కొరత సమస్య లేదు.. నీటి నిర్వహణే పెద్ద సమస్య అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. అందుకే రాష్ట్రాలమధ్య వివాదాలు వస్తున్నాయి. మనదేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 12 శాతం. అది 22 శాతానికి పెరగాలనేది మా లక్ష్యం అని గడ్కరీ అన్నారు.ఏటా వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలో వృథాగా కలుస్తోంది. దేశ ప్రగతిలో నీరు, విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ ప్రముఖ పాత్ర పోషిస్తాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఏపీ అభివృద్ధిలో నౌకాయాన శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. తొలుత సభకు వచ్చిన అందరికీ తెలుగులో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నమస్కారం చెప్పారు. మిగతాది 2లో...

## బనకచర్లపై లోకేశ్‌వి అవగాహన లేని మాటలు



**మిగులు జలాల గురించి అప్పడే ఎలా తేలుస్తారు**

**కెటిఆర్‌తో రహస్య భేటీ తరవాతనే తెరపైకి బనకచర్ల**

**డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు**

**కొల్లాపూర్,ఆగస్టు 02.ఆంధ్ర ప్రగతి:**బనకచర్లపై లోకేశ్ తదితర మంత్రుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. అసలు జలాలకే మోక్షం లేదంటే ఇక మిగులు జలాలు ఎక్కడివని అన్నారు. తెలంగాణ వినియోగించుకోగా వచ్చిన నీళ్లు వాడుకుంటామని అంటున్నారని, అది ఇప్పట్లో సాధ్యం కాదన్నారు. మిగతాది 2లో...

# క్రీడల్లో తెలంగాణ యువత రాణించాలి

**తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ’ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి**

**ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీ**

**చదువుతో పాటు ఆటల్లోనూ మేటి కావాలి**

**యువత పెడదోవపట్టకుండా క్రీడల్లో ప్రోత్సాహం**

హైదరాబాద్,,**ఆగస్టు 02. ఆంధ్ర ప్రగతి** ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీని తీసుకువస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుల్లోనే కాదు.. క్రీడల్లోనూ యువత రాణించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడా విధానం లేకపోవడం వల్ల పట్టణ ప్రాంతాల్లోని యువత పెడదోవ పడుతు న్నారని, క్రీడలను ప్రోత్సహించక పోవడం వల్లే యువత డ్రగ్స్ తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో ’తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ’ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. మిగతాది 2లో...






## దేశ ప్రగతికి చిహ్నాలు రోడ్లు, రవాణా మార్గాలే

**వాజ్‌పేయిూ ముందుచూపుతో స్వర్ణచతుర్భుజి**

**ఎన్డీయే వచ్చాక దేశంలో కీలకమైన ప్రాజెక్టులు**

**రూ.5వేల కోట్లతో 29 హైవే లకు శంకుస్థాపనలు**

**ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి**

2లో



## త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగాభారత్

**భారత్ ఎకానమీ ‘డెడ్’ అన్న ట్రంప్.. గట్టిగా బదులిచ్చిన ప్రధాని మోదీ**

**2028 నాటికి మూడో స్థానం ఖాయమంటున్న మోర్గాన్ స్టాన్లీ నివేదిక**

**ప్రగతి ఫలాలు నిరుపేదలకూ అందుతున్నాయని మోదీ వ్యాఖ్య**

**ప్రపంచ వృద్ధిలో 16 శాతానికి పైగా వాటా భారత్‌దేనని స్పష్టీకరణ**

2లో

## గ్రామాలు, వీధులపై కులాల పేర్లు వద్దు

**గ్రామాల పేర్లలో కుల ప్రస్తావన.. ఎన్‌హెచ్‌ఆర్‌సీ కీలక ఆదేశాలు**

NATIONAL HUMAN RIGHTS COMMISSION

National Human Rights Commission (NHRC)

2లో

**దేశవ్యాప్తంగా కులసూచిక పేర్ల తొలగింపుపై ఎన్‌హెచ్‌ఆర్‌సి దృష్టి**

**అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ**

**అవమానకరమైన పేర్లతో ఉన్న గ్రామాలు, వీధులపై నివేదికకు ఆదేశం**

**రాజ్యాంగ విలువలకు ఈ పేర్లు విరుద్ధమని కమిషన్ స్పష్టీకరణ**

**నాలుగు వారాల్లోగా చర్యల నివేదిక సమర్పించాలని గడువు**

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

**బిజెపికి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు**

**దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి**

**-తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం**

**- కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్**



న్యూఢిల్లీ,,**ఆగస్టు 02ఆంధ్ర ప్రగతి**

మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. మిగతాది 2లో...

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక



## షిప్పింగ్, పోర్టులు, రోడ్లతోనే
# దేశం వేగంగా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని రూ.5,233 కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. షిప్పింగ్, పోర్టులు, రోడ్లు అభివృద్ధి చెందితే ఆ దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఏపీ అన్ని రంగాల్లో వేగంగా దూసుకుపోతోంది. మంచి నాయకుడు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ గురించి ఎప్పుడూ వినేవాళ్లం. ఆయన లాంటి విజన్ ఉన్న నాయకుడు అరుదుగా ఉంటారు. ఆయన ఎప్పుడూ భవిష్యత్ గురించే ఆలోచిస్తారని అన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నాం. కొద్దికాలంలోనే జపాన్‌ను అధిగమించాం. ఒకటి, రెండు స్థానాల్లో అమెరికా, చైనా ఉన్నాయి. మోదీ హయాంలో మన రైతులు విద్యుత్ తయారు చేస్తున్నారు. ఇథనాల్ వల్ల దేశంలో రూ.లక్షల కోట్లు ఆదా అవుతాయన్నారు. భవిష్యత్‌లో విమానాలు కూడా రైతులు తయారు చేసే ఇంధనంతోనే నడుస్తాయి. ఇథనాల్, మిథనాల్, సీఎన్‌జీ, బయో డీజిల్ వినియోగం వేగంగా పెరుగుతోంది. ఈవీ వాహనాల తయారీ శరవేగంగా పెరుగుతోంది. లిథియం బ్యాటరీల ఖర్చు క్రమంగా తగ్గుతోంది. వంద శాతం ఇథనాల్‌తో నడిచే వాహనాలు రావాలి. కాలుష్య రహిత దేశమే మన లక్ష్యం కావాలని అన్నారు ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.లక్ష కోట్లతో పనులు ప్రారంభిస్తాం. నాగ్‌పూర్, జబల్‌పూర్‌లో వరిగడ్డి వినియోగించి రోడ్లు వేశాం అన్నారు. అమెరికాలో ఉన్న రోడ్ల వల్లనే అమెరికా రిచ్ అయిందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు వెళ్తోందన్నారు.. చంద్రబాబు విజన్ ఉన్న నేత.. ఎప్పటికీ ఆదర్శంగా ఉంటారు. ఆంధ్రప్రదేశ్ లో షిప్పింగ్ వల్ల ఎంతో అభివృద్ధి చెందుతోంది.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఏపీని అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని కేంద్ర మంత్రి వెల్లడించారు. చంద్రబాబు తను సీఎంగా దేశానికి విజన్ చూపారని.. భవిష్యత్తు పై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. నాలెడ్జిని వెల్త్ గా మార్చేదే విజన్ అని.. చంద్రబాబు డెవలెప్మెంట్ విజన్ పట్ల ఆయనను అభినందించాల న్నారు. నేను షిప్పింగ్ మంత్రిగా ఉన్నప్పుడు తన వద్ద రూ. 9వేల కోట్లు బడ్జెట్ ఉంటే రూ.12 లక్షల కోట్లు- పనులు చేశామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. పోర్టు ఉన్న రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని.. దీంతో బస్సు, రైలు కన్నా జలమార్గంలో చాలా ఖర్చు తగ్గుతుందన్నారు. ఇండియాలో లాజిస్టిక్ కాస్ట్ 16శాతం ఉంటే చైనాలో 8 శాతం అమెరికాలో 12 శాతం ఉందన్నారు. మనం 9 శాతం లాజిస్టిక్ కాస్టుకు వస్తే ఉద్యోగాలు వస్తాయి.. ఎగుమతులు పెరుగుతాయని తెలిపారు. దేశం రోడ్డు నెట్వర్క్ విషయంలో ఏపీలో ఎంతో వర్కు చేశామన్నారు. ఏపీలో లక్ష కోట్ల పనులు చేశాం.. రెండు నెలల్లోనే అమెరికాతో సమానంగా రోడ్లు తయారవుతాయన్నారు. పోలవరానికి హెలికాప్టర్ లో వెళ్లినప్పుడు ఎంతో నీరు సముద్రంలో కలిసిపోతుందని చూశాం. అమెరికా సాటిలైట్ తో ఏఐ వాడి మా గ్రామంలో వ్యవసాయం చేస్తున్నాం. దేశ ఆర్థికవృద్ధిలో 22శాతం వ్యవసాయం నుంచి వస్తోంది. రోడ్లు బాగా వేయాలనే బాధ్యత ప్రధాని నాకు ఇచ్చారు.. నేను ఇంజినీర్‌ని కాదు. గోదావరి నుంచి కావేరి వరకూ నీటిని ఉపయోగించు కోవచ్చు. ఈ దేశంలో పుష్కలంగా నీరు ఉంది.. నీటి వినియోగం సరిగా లేదు. నా వద్ద ఏపీకి సంబంధించి అతిపెద్ద లిస్టు ఉంది.. వెబ్ సైట్లో వాటి వివరాలను ఉంచుతాం. ఏపీలో కూడా యాక్సిడెంట్ల సంఖ్య ఎక్కువే. యాక్సిడెంట్ విషయంలో చాలా ముందు ఉంది. ప్రతి జిల్లాలో వాటిని తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని నితిన్ గడ్కరి వ్యాఖ్యానించారు.

## క్రీడల్లో తెలంగాణ యువత రాణించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశంలో నూతన విధానాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంతో పోటీపడే మనం.. క్రీడల్లో వెనకబడి ఉండడం బాగాలేదన్నారు. భారత్‌కు బలమైన క్రీడా వేదిక కావాలని.. అందులో తెలంగాణ ప్రధానంగా ఉండాలని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.ఫస్ట్ ఎడిషన్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామని.. యువతకు దశ దిశా లేకపోవడం బాధాకరమని అన్నారు. వ్యసనాల రూపంలో మనవైపు వేగంగా ప్రమాదం దూసుకొస్తుందని అన్నారు. ఓ విధానం లేకపోవడం వల్లే సమస్యలు వస్తున్నాయని.. అందుకే నూతన క్రీడావిధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు. క్రీడల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని భావిస్తున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 పై స్పోర్ట్స్ చాప్టర్ పెడతామని అన్నారు. 1956లో ఫుట్ బాల్ టీంలో మనవాళ్ళు 9 మంది ఉండేవారని.. క్రీడల్లో హైదరాబాద్ కు మంచి పేరు ఉండేదని అన్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో రాణించినవారిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. చదువుల్లోనే కాదు, క్రీడల్లోనూ రాణిస్తే ఉద్యోగం ఇస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో క్రీడా నైపుణ్యానికి కొదవ లేదని అన్నారు. ఇప్పుడు స్టేడియంలు ఫంక్షన్ హాల్స్ గా మారాయని అన్నారు. ఒలంపిక్స్ లో ఒక్క గోల్డ్ మెడల్ కూడా రాకపోవడం సిగ్గు అనిపిస్తోందని అన్నారు.మనకంటే చాలా చిన్న దేశాలు క్రీడల్లో రాణిస్తున్నాయని అన్నారు. ఇటీ-వల సౌత్ కొరియాను సందర్శించామని.. అక్కడ స్పోర్ట్స్ వర్సిటీలో చదివినోళ్లే గోల్డ్ మెడల్స్ కొట్టారని అన్నారు.చైతన్యానికి పోరాటానికి మారుపేరైన తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి పోరాటం చేసిన యువత నేడు దశ దిశా లేకుండా.. ప్రభుత్వాలకు సరైన విధానాలు లేకపోవడం వల్ల వ్యసనాల వైపు వేగంగా ప్రయాణిస్తున్నారని అన్నారు. పోరాట స్ఫూర్తి, చైతన్యం ఉన్న ఈ ప్రాంతం క్రీడల్లో రాణించాలని, దేశానికి గొప్ప పేరు తేవాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రానికి క్రీడావిధానం ఉండాలని, క్రీడా విధానంలో రాజకీయ జోక్యం తగ్గించాలని, క్రీడాకారుల స్ఫూర్తిని పెంచాలని పబ్లిక్ ప్రైవేట్ ప్పార్టర్ షిప్ తో నూతన క్రీడా విధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు.

## బనకచర్లపై లోకేశ్‌వి అవగాహన లేని మాటలు

(మొదటి పేజీ తరువాయి)

పోలవరం లాంటి ప్రాజెక్టును పూర్తి చేయలేక పోతున్నారని అంటూ..ముందు దాని సంగతి చూడాలన్నారు. ఎపి మంత్రులు బనకచర్ల విషయంలో చేస్తున్న ప్రకటనలు వాస్తవ విరుద్ధమన్నారు, ఇకపోతే కెటిఆర్ లోకేశ్ కలిసిన తరవాతనే లోకేశ్ బనకచర్ల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ ఇద్దరి మధ్య చీకట్లో ఏ ఒప్పందం కుదరిందో చెప్పాన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదన్నారు. కనీసం గతంలో కాంగ్రెస్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను కూడా ఆ పార్టీ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ- సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కృష్ణా నదిపై గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా ఎందుకు కట్టలేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ నిర్మించే ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయిన తర్వాత బనకచర్ల కట్టుకోవచ్చు న్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు ఏపీ మంత్రులు మాట్లాడకూడదన్నారు. తెలంగాణకు ద్రోహం చేసింది.. భారత రాష్ట్ర సమితని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీ వెళ్లారు కాబట్టే బనకచర్ల ప్రాజెక్టు ఆగిందన్నారు. ఏపీ మంత్రి లోకేశ్ తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయకూడదన్నారు. మిగులు జలాలు ఉంటేకదా బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. 2 లక్షల ఎకరాలు మునిగిపోకుండా పోలవరం కట్టుకోవచ్చు. ముంపు గ్రామాల ప్రజల తరఫున పోరాడేందుకు మేం సిద్ధంగా ఉన్నామని డిప్యూటి సిఎం అన్నారు.ద

## గ్రామాలు, వీధులపై కులాల పేర్లు వద్దు

### గ్రామాల పేర్లలో కుల ప్రస్తావన.. ఎన్‌హెచ్‌ఆర్‌సీ కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ,,ఆగస్టు 02ఆంధ్ర ప్రగతి** దేశవ్యాప్తంగా గ్రామాలు, కాలనీలు, వీధులకు ఉన్న కులసూచిక, అవమానకరమైన పేర్ల విషయంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. ఇలాంటి పేర్లను కొనసాగించడం రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వ, ఆత్మగౌరవ హక్కులను కాలరాయడమేనని స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది.గత నెలలో  అందిన ఒక ఫిర్యాదును ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యుడు ప్రియాంక్ కనూంగో నేతృత్వంలోని ధర్మాసనం జూలై 28న పరిశీలించింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇంకా కుల వివక్షను ప్రతిబింబించేలా ఊర్ల పేర్లు ఉండటంపై ఫిర్యాదుదారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పేర్లు షెడ్యూల్డ్ కులాల ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాయని, సామాజిక వివక్షకు కారణమవుతున్నాయని కమిషన్ అభిప్రాయపడింది.ఈ నేపథ్యంలో, మానవ హక్కుల పరిరక్షణ చట్టం-1993లోని సెక్షన్ 12 కింద ఈ విషయాన్ని సుమోటోగా స్వీకరించినట్లు కమిషన్ తెలిపింది. పోస్టల్ విభాగంతో పాటు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు పంపింది. ఇలాంటి అవమానకరమైన పేర్లను సమీక్షించి, వాటిని మార్చాలని ఫిర్యాదుదారు కోరినట్లు కమిషన్ తన ఉత్తర్వుల్లో పేర్కొంది.ఈ సందర్భంగా గతంలోని పలు ప్రభుత్వ ఆదేశాలు, న్యాయస్థానాల తీర్పులను ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఉటంకించింది. 'హరిజన్', 'గిరిజన్' వంటి పదాలను వాడొద్దని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 1982లోనే ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేసింది. అలాగే, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నివారణ చట్టం-1989 ప్రకారం కులం పేరుతో దూషించడం నేరమని స్పష్టం చేసింది. ఒడిశా, మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ వంటి రాష్ట్రాలు ఇప్పటికే ఇలాంటి పేర్ల మార్పునకు చర్యలు తీసుకున్నాయని తెలిపింది.

# దేశ ప్రగతికి చిహ్నాలు రోడ్లు, రవాణా మార్గాలే

**వాజ్‌పేయీ ముందుచూపుతో స్వర్ణచతుర్భుజి**

**ఎన్డీయే వచ్చాక దేశంలో కీలకమైన ప్రాజెక్టులు**

**రూ.5వేల కోట్లతో 29 హైవే లకు శంకుస్థాపనలు**

**ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి**



**అమరావతి,,ఆగస్టు 02. ఆంధ్ర ప్రగతి**

ఒక దేశ ప్రగతికి చిహ్నాలు రోడ్లు, రవాణా మార్గాలని ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆనాడు వాజ్‌పేయీ ముందుచూపుతో స్వర్ణచతుర్భుజి రహదారులు తెచ్చారని.. ఆయన వేసిన రోడ్ల వల్లే దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రూ.5 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఇవాళ ఏపీలో రూ.5వేల కోట్లతో 29 హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసుకున్నాం. ఎన్డీయే వచ్చాక దేశంలో కీలకమైన ప్రాజెక్టులు చేపట్టింది. ఇవాళ హైవేల నిర్మాణ వేగం మూడురెట్లు- పెరిగింది. అడవితల్లి బాట పేరుతో గిరిజన ప్రాంతాల్లోనూ రోడ్లను నిర్మిస్తున్నారు. 78 ఏళ్లుగా రోడ్లు లేని గిరిజన ప్రాంతాలకు ఇప్పుడు రోడ్లు వేస్తున్నారు. డోలీ మోతలు లేకుండా చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుంబిగించాయి. మెరుగైన రోడ్లపైనే రాష్ట్ర ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. కూల్చివేతల ప్రభుత్వం, రోడ్లు వేయని ప్రభుత్వాన్ని చూశాం. మరో 15 ఏళ్ల పాటు- కూటమి ప్రభుత్వం బలంగా ఉండాలని అన్నారు. కూల్చివేతలతో గత ప్రభుత్వం మొదలైతే.. ప్రతీ గ్రామంలో కూటమి ప్రభుత్వం గుంతలు పూడ్చి కొత్త రహదారులు నిర్మిస్తోంది. కూటమి ఐక్యతను దెబ్బతీసే కుట్రలన్నింటినీ ఐక్యతతో ఛేదిద్దాం. కూటమి నాయకుల మధ్య చిన్న చిన్న పొరపొచ్చాలు వచ్చినా.. పరిష్కరించుకుని కలసికట్టు-గా ముందుకు సాగుదాం. అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలి. ఇవాళ దేశ ప్రగతికి, పురోగతికి సంబంధించిన కార్యక్రమానికి ఏపీ వేదికైంది. సుస్థిర ఆర్థికాభివృద్ధితో దేశం ముందుకెళ్తోంది. వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు ప్రధాన ఆయుధం మౌలిక వసతుల కల్పన. హైవే మాన్ ఆఫ్ ఇండియాగా గడ్కరీ జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి గడ్కరీ.. ఈ ముగ్గురి విజన్‌తో దేశం, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయని పవన్ అన్నారు. ప్రపంచంలో అత్యంత ప్రభావ వంతమైన నాయకులుగా మోడీ గుర్తింపు తెచ్చుకున్నారు.. వికసిత భారత్ వైపు ప్రయాణం చేస్తున్నాం.. గడ్కరీ దూరదృష్టి పట్టుదల ప్రత్యేకమని పవన్ అన్నారు. లక్ష 46 వేల కిమి జాతీయ రహదారులు పెరిగాయి. నిర్మాణ వేగం మూడు రెట్లు- బడ్జెట్ ఆరు రేట్లు- పెరిగాయని వెల్లడించారు. గడ్కరిని హై వై మాన్ ఆఫ్ ఇండియా అంటారని పవన్ కళ్యాణ్ కొనియాడారు.. మన రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో కొండ రహదారుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. అభివృద్ధి పథంలో అందరూ బావుండాలని పీఎం జన్ మన్ పథకంలో అడవి తల్లి బాటలు వేస్తున్నారని చెప్పారు. డోలి మోతల ఇబ్బందులు తొలగిపోతాయి. గత ప్రభుత్వం కూల్చివేతలతో మొదలయిందన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఊరికి ఊరికి మధ్య రోడ్లు వేస్తున్నామని.. ఒక పదిహేనేళ్లు కూటమి ఉండాలన్నారు. కూటమి ఐక్యత ను దెబ్బ తీసే ప్రయత్నం చేస్తారు.. ఆంధప్రదేశ్ ఖ్యాతి తెలియాలి. తాను చేసిన కృషి వల్ల కూటమి ఏర్పడి పెట్టు-బడులు వస్తున్నాయని అన్నారు. చిన్న చిన్న పొరపాట్లు- ఉంటే బీజేపీ నాయకులు టీ-డీపీ నాయకులు సరిదిద్దుకోవాలని సూచించారు.

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు.

ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు.ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు.

ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఊఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

--------------

# త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగాభారత్

**భారత్ ఎకానమీ 'డెడ్' అన్న ట్రంప్..**
**గట్టిగా బదులిచ్చిన ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ,,ఆగస్టు 02. ఆంధ్ర ప్రగతి**

భారత ఆర్థిక వ్యవస్థ 'చచ్చిపోయింది' (డెడ్ ఎకానమీ) అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర విమర్శలపై ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బదులిచ్చారు. భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోందని, విమర్శలకు గణాంకాలే సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం భారత, అంతర్జాతీయ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.ఇటీవల ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ విషయంపై స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. "భారత్ సాధిస్తున్న వృద్ధి, ప్రగతి ఫలాలు దేశంలోని నిరుపేదలకు, అట్టడుగు వర్గాలకు సైతం అందుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దీనికి నిదర్శనం" అని మోదీ పేర్కొన్నారు.ప్రధాని మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు కూడా బలం చేకూరుస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోర్గాన్ స్టాన్లీ 2025లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని అంచనా వేసింది. గతంలో ఘనా వంటి దేశాల్లో పర్యటించినప్పుడు కూడా మోదీ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా దాదాపు 16 శాతంగా ఉందని, స్టార్టప్ వ్యవస్థలో ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచిందని ఆయన గుర్తుచేశారు. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) వంటి డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తెచ్చాయని వివరించారు. ఆత్మనిర్భర్ భారత్, దేశీయ తయారీకి ప్రోత్సాహకాలు, డిజిటల్ మౌలిక వసతుల బలోపేతం వంటి ప్రభుత్వ విధానాలు ఈ ఆర్థిక ప్రగతికి పునాదులు వేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. జర్మనీ, జపాన్ వంటి దేశాలను అధిగమించి భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో ట్రంప్ వంటి విమర్శకులకు ప్రధాని మోదీ గణాంకాలతోనే సమాధానం ఇచ్చారు.

# ఇక వ్యవసాయం పండగే

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి తొలి విడతగా రూ.7,000 చొప్పున నేరుగా జమ చేశారు.ఈ పథకం కింద రైతులకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.5,000, కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ వాటాగా రూ.2,000 కలిపి మొత్తం రూ.7,000 రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఈ ఒక్క విడతలోనే రాష్ట్రంలోని రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి చేకూరుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,343 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించిన చంద్రబాబు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ఈ పథకాన్ని ప్రారంభించడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. "రైతుల కళ్లలో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలన్నదే నా కోరిక. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుండటం చెప్పలేని సంతృప్తినిస్తోంది," అని ఆయన అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులోకి తెస్తామని, ఏ పంట వేస్తే లాభాలు వస్తాయో అధ్యయనం చేసి సూచనలు అందిస్తామని భరోసా ఇచ్చారు. రైతులకు ఇతర పథకాల ద్వారా కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్‌కు రాయితీలను పెంచామని, ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని గుర్తుచేశారు. మహిళల కోసం ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, దీపం పథకం కింద ఏటా మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. పథకం అమలులో రైతులకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి కోసం ప్రత్యేక పోర్టల్, టోల్ ఫ్రీ నెంబర్ (155251) ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు.

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం- రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి కలుగుతోందని అన్నారు. పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు- ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు- మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మతులు చేసి ప్రాజెక్టును సంరక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్ కి ఫేజ్ వన్ పూర్తిచేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. గతంలో ఎన్నడూ చూడని కొత్త రాజకీయాలు చూస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న ఒక పార్టీ ...అమరావతి ఆడబిడ్డలను వేశ్యలుగా చిత్రీకరించింది. ఆ పార్టీ అధినేత ప్రకాశం జిల్లా పొదిలి వచ్చినప్పుడు ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని కోరగా వారిపై దౌర్జన్యం చేశారు. టీ-డీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని వైసీపీ నేత నల్లపురెడ్డి పశువులా దూషించాడు. పార్టీ అధినేత ఏం చేశాడు? మందలించకుండా.. మా వాళ్లకు చెప్తే చాలు...ఇళ్లలోకి పోయి రప్పా రప్పా లేపేస్తారని అంటు-న్నాడు. బాబాయ్ హత్య విషయంలో నన్నూ ఏమార్చారు. పల్నాడులో వైసీపీ కార్యకర్త ఆయన కారు కిందే పడితే ఎత్తి పొదల్లో పడేశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం లో మామిడికి ధర లేదని మామిడి పళ్లను ట్రాక్టర్ల కింద తొక్కించి రాజకీయ విన్యాసం చేశాడు. నెల్లూరులో జనం వచ్చినట్టు- ఫేక్ వీడియో ప్రదర్శించాడని చంద్రబాబు మండిపడ్డారు. రాజకీయ పార్టీలు ప్రజల కోసం పని చేయాలి. వారి అంతిమ లక్ష్యం అధికారమైనప్పటికీ నైతిక విలువలు, పద్ధతులు, నిబంధనలు, కట్టు-బాట్లు- తప్పనిసరిగా పాటించాలి. జగన్ ను చూసి రప్పా రప్పా, బూతుల పంచాంగం, గొడ్డలి వేట్లు- నేర్చుకోవాలా? పేదల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు నేను పనిచేస్తున్నాను. నేను అభివృద్ధి చేసిన తెలంగాణ ఎలా ఉందో చూశారుగా. అంతకు మిన్నగా ఏపీని 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ గా తయారు చేస్తానని సీఎం చంద్రబాబు తెలిపారు.

# కొత్త లక్ష వితంతు పెన్షన్లు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు

### మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 02:**రాష్ట్ర వ్యాప్తంగా కొత్త లక్ష వితంతు పెన్షన్లు మంజూరు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు అండగా నిలువడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. శనివారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి గ్రామాల్లో కొత్తగా మంజూరు అయిన పెన్షన్లను లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్తగా పెన్షన్లు మంజూరు చేసి అర్హులైన వారికి భరోసా ఇచ్చారని, ఈ నెల ఆగస్టు నుంచే మంజూరు అయిన కొత్త పెన్షన్లు పాత ముచ్చుమర్రి. కొత్త ముచ్చుమర్రి గ్రామాల్లో అర్హులకు అందజేశామన్నారు.

# ఎంపీ నిధుల పనుల్లో నాణ్యత పాటించాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 02:**
నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధుల ద్వారా చేపట్టే పనుల్లో నాణ్యత పాటించాలని సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి కోరారు. శనివారం నంద్యాల మండలం కానాల, గోస్పాడు మండలం ఎం. కృష్ణాపురం గ్రామాల్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరీ నిధులతో జరుగుతున్న సిమెంట్ రోడ్లు, తాగునీటి పైప్ లైన్ నిర్మాణం పనులను నరహరి విశ్వనాథ్ రెడ్డి, నంద్యాల పంచాయతీ రాజ్ ఇంజనీర్ నరేష్, ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీర్ మురళీనాయక్, పంచాయతీ కార్యదర్శి సరకమ్మ, ఏ ఈ రమ్య, అజయ్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల దినోత్సవం

# శ్రీకృష్ణ కుచేల స్నేహబంధం అజరామరం.

### - బాలాకాడమీ రవీంద్ర హై స్కూల్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఆగస్టు 02:**
నంద్యాల పట్టణంలో సిల్వర్ ఓక్స్ బాలాకాడమీ రవీంద్ర హైస్కూల్లో ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం నాడు జరుపుకొను స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపాల్ మాధవి లత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..

స్నేహానికి ఎల్లలంటూ ఏమీ లేవు ఎవరికైనా గొప్ప స్నేహితులు ఉంటే అంత మించిన ఆస్తి మరొకటి లేదని చెప్పవచ్చు పురాణ ఇతిహాసాల విషయానికొస్తే మహాభారతంలో కర్ణుడు– దుర్యోధనులు, శ్రీకృష్ణ–కుచేలులు, రామాయణంలో శ్రీరామ– సుగ్రీవుల స్నేహం నీటి తరం స్నేహితులకు ఇప్పటికీ ఆదర్శమే. మనకు ఎవరెవరు అమ్మానాన్నలకి ఉండాలో ఆ దేవుడే పై లోకంలో నిర్ణయిస్తాడని కానీ స్నేహితులను ఎంపిక చేసుకునే అవకాశం మనకు మాత్రమే ఉంటుంది. అమ్మానాన్నల తర్వాత అంతటి ఆత్మీయతను పంచే పదం స్నేహమే మనుషులకు స్నేహం అన్నది దేవుడు ఇచ్చిన గొప్ప వరం.

కురుక్షేత్ర యుద్ధ సమయంలో దుర్యోధనుడు రాత్రిపూట యుద్ధం చేయమని కోరుతాడు. రాత్రిపూట యుద్ధం చేయడం ధర్మం కాదు కానీ స్నేహితుడు కోరాడని చెప్పి కర్ణుడు ధర్మాన్ని లెక్క చేయలేదు అది వారిద్దరి మధ్య ఉన్న స్నేహబంధానికి చక్కని ఉదాహరణ. శ్రీకృష్ణ కుచేలులు సాందీప మహర్షి ఆశ్రమంలో విద్యాభ్యాసం చేశారు అయితే శ్రీకృష్ణుడు యాదవ వంశ రాజు కనుక తమ రాజ్యాన్ని పరిపాలిస్తుంటాడు మరోవైపు కుచేలుడు కటిక పేదరికంతో అలమటిస్తుంటాడు అయితే శ్రీ కృష్ణుడు తన స్నేహితుడైనప్పటికీ తనను ఆదరిస్తాడో లేదో అన్న సందేహం కుచేలుడి లో ఉంటుంది. ధైర్యం చేసి తన చిన్ననాటి స్నేహితుడు కృష్ణుని వద్దకు వెళ్తాడు దీంతో కుచేలుడి జీవితమే మారిపోతుంది. కటిక పేదరికం అనుభవించిన కుచేలుడు అష్టైశ్వర్యాలతో తులతూగూతారు. శ్రీరామ సుగ్రీవులు అగ్నిసాక్షిగా మిత్రులై సీజన్ వెతకడంలో విశేష ప్రయత్నం చేసి శ్రీరాముని సహాయం చేసి తమ స్నేహాన్ని నిలబెట్టుకుంటాడు.

పురాణాల్లో ఎంతోమంది ఇలాంటి గొప్ప స్నేహితులు ఉన్నా మనకు కర్ణ దుర్యోధనులు కృష్ణకుచేలుల శ్రీరామ సుగ్రీవుల పేర్లే ఎక్కువగా వినిపిస్తాయి. ఎందుకంటే వారి స్నేహం అనన్య సామాన్యమైంది. స్నేహితుడు కోసం ఏమైనా చేసే చేయగలిగే వ్యక్తిత్వం వారిది. అందుకనే వారి స్నేహాన్ని ఇప్పటికీ గుర్తు చేసుకుంటాము ఇక మంచి స్నేహం ఎప్పటికీ ఒక వ్యక్తి వికాసానికి మార్గం చూస్తుంది మిత్రుడు తోడుగా ఉంటే ఆయుధం అవసరం లేదని ఇంతటి ధైర్యాన్ని స్నేహితులు మనకు ఇస్తారని ప్రతి వ్యక్తి జీవితంలోనూ స్నేహితుడికి ముఖ్యపాత్రగా ఉంటుంది అందుకని జీవించి ఉన్నంతకాలం మన స్నేహం చిరకాలం కొనసాగాలా చూసుకోవాలని.... కాబట్టి స్నేహం జిందాబాద్ అని హ్యాపీ ఫ్రెండ్షిప్ డే సందర్భంగా స్నేహం యొక్క గొప్పతనాన్ని కొనియాడారు.

స్నేహమంటే ఇదేరా బాలాకాడమీ రవీంద్ర హై స్కూల్,నంద్యాల పట్టణంలో సిల్వర్ ఓక్స్ బాలాకాడమీ రవీంద్ర హైస్కూల్లో ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం నాడు జరుపుకొను స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపాల్ మాధవి లత విద్యార్థులలో స్నేహభక్తి భావాలను పెంపొందిస్తూ స్నేహానికి జాతి, మత, కుల, వర్గ భేదాలు ఉండవని మనుషులు వేరైనా ప్రాణం ఒకటే అని మహాభారతంలోని శ్రీకృష్ణ కుచేలుల స్నేహాన్ని గుర్తుచేసి స్నేహం యొక్క గొప్పతనాన్ని స్నేహం యొక్క విలువలను విద్యార్థులకు తెలియజేశారు.

# బేతంచెర్ల కేజీబీవీ హాస్టల్ విద్యార్థుల ప్రాణాలను కాపాడండి.

### నాలుగు రోజుల క్రితమే విద్యార్థిని చనిపోయిన పట్టించుకోని అధికారులు.

### శనివారం నాడు ఇద్దరు విద్యార్థులకు అస్వస్థత.

### భార్గవ్. యన్న సీపీఐ నేత, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ డిమాండ్.







**ఆంధ్ర ప్రగతి బేతంచెర్ల ఆగస్టు 02:**
బేతంచెర్ల పట్టణంలో బనగానపల్లె రహదారిలో ఉన్న కేజీబీవీ గురుకుల పాఠశాలలో విద్యార్థినీల ప్రాణాలను కాపాడాలని సీపీఐ నేత భార్గవ్.యన్నా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ మండల నాయకులు ప్రదీప్, మధు, ఫారుక్ లు డిమాండ్ చేశారు. కేజీబీవీ గురుకుల పాఠశాలలో నాలుగు రోజుల క్రితమే ఒక విద్యార్థిని లలిత మాధురి 8వ తరగతి చనిపోయిన సంఘటన మరవకముందే మళ్లీ ఈరోజు శనివారం సాయంత్రం కేజీబీవీ గురుకుల పాఠశాలకు చెందిన విజయలక్ష్మి 9వ తరగతి నాగ భవాని ఏడవ తరగతి విద్యార్థులు తీవ్రమైన అస్వస్థతకు గురైనారు. స్థానికంగా ఉండవలసిన వార్డెన్, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులను పట్టించుకోకపోవడంతో విద్యార్థుల ప్రాణాలు గాలిలో దీపమయ్యాయని స్థానిక అధికారులకు సమాచారం చేరవేయాలని సీపీఐ నేత భార్గవ్ ఫోన్ చేసినా ఎవరు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జిల్లా స్థాయి అధికారులు అందరూ వచ్చి విచారణ చేసిన ఫలితం మాత్రం శూన్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి చొరవ తీసుకొని క్షణమే స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని కోరారు. స్థానిక కేజీబీవీ గురుకుల పాఠశాల లో విద్యార్థినిల మరణాలపై తక్షణమే సమగ్రమైన విచారణ జరపాలని బాధ్యులపై శాఖ పరమైన చర్యలు



తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థినీల అత్యవసర చికిత్స నిమిత్తం దగ్గరుండి అంబులెన్స్ ఎక్కించి కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపడం జరిగిందన్నారు.

# రంగస్థలం నాటకానికి విశేష సేవలందించిన బళ్లారి రాఘవాచార్య.

### డిఆర్ఓ రామునాయక్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 02:**
రంగస్థలం నాటకానికి బళ్లారి రాఘవాచార్య విశేష సేవలు అందించారని డిఆర్ఓ రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం నంద్యాల కలెక్టరేట్ నందు బళ్ళారి రాఘవాచార్య జయంతి సందర్భంగా డిఆర్ఓ రామునాయక్, జిల్లా అధికారులు బళ్ళారి రాఘవాచార్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ.. తాడిపత్రి ఆచార్య అని పేరొందిన రాఘవాచార్య రంగస్థలం నాటకంలో వైవిధ్యమైన పాత్రలు ధరించి పరిణితి చెందిన కళాకారుడుగా గుర్తింపు పొందారన్నారు. తొలి తరం కళామ్మతల్లి ముద్దుబిడ్డగా నేటితరం నటీనటులకు ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. రాయలసీమలో జన్మించిన రాఘవాచార్య రంగస్థలంలో తన నటనతో ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. గాంధీజీతో పాటు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ లతో నటనతో శభాష్ అనిపించుకున్న నటులని తెలిపారు. తెలుగు నాటకాలతో పాటు ఆంగ్లము కన్నడ భాషలలో సైతం నాటకాలను ప్రదర్శించారని తెలిపారు. నాటక ప్రదర్శనలో భాగంగా ఇంగ్లాండ్ లో పర్యటించిన రాఘవాచార్య నాటక ప్రదర్శనలు చూసి బెర్నాడ్ షా మెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఆగస్టు 4న తాసిల్దార్ కార్యాలయం ఎదుట జరుగు ధర్నాలో పాల్గొనండి.

### - ప్రజా సంఘాల ఐక్యవేదిక




**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు ఆగస్టు 02:**
స్మార్ట్ మీటర్ల పై పోరు బాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ స్మార్ట్ మీటర్ల వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది అని పట్టణ పౌర సమాఖ్య నాయకులు ఏ. రణధీర్,,సురేంద్ర కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి సుధాకర్, సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి వీరన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు జి నాగేశ్వరావు లు అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రజలను దోచి అదానీ ఆస్తులు పెంచడం కోసమే కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న గతంలో జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు స్మార్ట్ మీటర్లు పెట్టడం వలన ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. ప్రజలు ముందుగానే డబ్బులు చెల్లించి స్మార్ట్ మీటర్ ను రీఛార్జ్ చేసుకుంటేనే కరెంటు వస్తుందని డబ్బులు అయిపోయిన మరుక్షణమే కరెంటు పోతుందని దీనివల్ల ప్రజలకు నష్టమని అన్నారు. గంట గంటకు కరెంటు చార్జీల రేటు మారడం వలన కరెంటు చార్జీల భారం ప్రజలపై పడుతుందని ప్రజల కోసం ఆలోచించే ఏ ప్రభుత్వమైనా స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తారని అన్నారు. అక్రమంగా గత ప్రభుత్వము సఖి తో చేసుకున్న విద్యుత్ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని మా ఇళ్ళలో స్మార్ట్ మీటర్ బాంబులు పెట్టొద్దని ఆగస్టు 4 వ తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు ఆత్మకూర్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా చేయబోతున్నామని ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని ప్రజల అనుమతి లేకుండా ఇళ్లకు పెడుతున్న స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా అభ్యంతరాలు తెలపాలని ప్రజలను కోరారు.

# రాష్ట్రస్థాయి జూడో పోటీలకు గిరిజన పాఠశాల విద్యార్థుల ఎంపిక.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 02:**మహానంది గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు శివ సాయి,ఆదిత్య, చిన్న, బిసన్నలు నంద్యాల ఇండోర్ స్టేడియంలో జరిగిన సబ్ జూనియర్ జూడో పోటీల్లో జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు సత్యాలు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 9వ తేదీన మంగళగిరిలో జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీలకు విద్యార్థులు పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయి జూడో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సత్యాలు,వ్యాయామ ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, సిబ్బంది అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.


# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది.రైతుల శ్రేయస్సు కోసం విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రి.రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్.**

**రైతులందరికీ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం.రైతులు అధికం మోతాదులో యూరియా వాడరాదు.జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**








**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 02:**
రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశంజిల్లా, దర్శి గ్రామంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం, 2025- 26 ఆర్థిక సంవత్సరానికి మొదటి విడతగా ఒక్కొక్క రైతుకు అన్నదాత సుఖీభవ ద్వారా 5వేలు, పీఎం కిసాన్ ద్వారా 2, వేలు మొత్తం 7000 రూపాయలు రైతుల ఎకౌంటుకు జమ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా నంద్యాల మండల పరిధిలోని కానాల గ్రామంలోని బుగ్గ రామేశ్వరం దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ జిల్లా స్థాయి కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, పాల్గొని పీఎం సీఎం గారి ప్రత్యక్ష ప్రసంగాన్ని వీక్షించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ, న్యాయ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ....రైతులు పంట వేసినప్పటినుంచి ధాన్యం ఇంటికి వచ్చేవరకూ ప్రభుత్వం అండగా ఉంటూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించడం జరుగుతుందన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రైతుల సంక్షేమానికి విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పంట వేసి నష్ట పోయినట్లయితే వెంటనే వారికి ఇన్సూరెన్స్ ద్వారా నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు సేవ కేంద్రాల ద్వారా ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఈ క్రాప్ పంట నమోదు చేసుకోవాలని ఈ క్రాపు పంట నమో ద్వారా ప్రభుత్వ పథకాలు రైతులకు సులభతరంగా అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి వ్యవసాయ రంగంలో విశేష మార్పు కనిపించే విధంగా సబ్సిడీతో యంత్ర పరికరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

గతంలో పెన్షన్, రేషన్ కార్డులు కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరిగే వారిని నేడు అధికారులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల గుమ్మం తట్టి వారికి పథకాలు అందించడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఈ పథకం వర్తింపజేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు నాలుగువేల నుంచి 15 వేల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎప్పుడూ ఎన్నడూ లేని విధంగా ప్రతి కుటుంబానికి దాదాపు లక్ష రూపాయల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.

గతంలో నంద్యాల జిల్లాలో కేసీ కెనాల్ కాలువ తప్ప ఏమీ లేదని ప్రస్తుతం మన ప్రాంతంలో నాలుగైదు కాలువల ద్వారా ఈ ప్రాంతానికి నీరు వస్తుందన్నారు. ఇదంతా దివంగత ఎన్టీ రామారావు గారి కృషి వల్ల నేడు నంద్యాల జిల్లా సస్యశ్యామలంగా ఉందన్నారు. నేడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

రైతులు ఎక్కువ మోతాదులో యూరియా వాడకుండా అవసరం మేరకు మాత్రమే వాడాలన్నారు. ఎకరాకు కేవలం రెండు బ్యాగులు మాత్రమే యూరియా వాడాలని ఎక్కువ యూరియా వాడడం వల్ల భూసారం దెబ్బతిని ప్రజలకు అనేక రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు.

గతంలో వర్షాధారం మీద ఆధారపడి మన ప్రాంతంలో ఉన్న చెరువులు కుంటలు నిండే పరిస్థితి ఉండేదని నేడు తెలుగు గంగా, హెచ్ ఎన్ ఎస్ ఎస్ తదితర కాలువల ద్వారా మన చెరువులు నింపుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రస్తుతం అమరావతి నుంచి కుప్పం వరకు కాలువల ద్వారా నీరు పోవడంతో మన ప్రాంత వ్యవసాయ భూములకు అధిక డిమాండ్ ఏర్పడిందన్నారు. వెనకబడి ఉన్న మన ప్రాంతానికి మంచి డిమాండ్ రావడం ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాల వల్లనే అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో చాలామంది నిరుద్యోగులకు ఉపాధిగా అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ మరియు పోలీస్ ఉద్యోగాలు కూడా చాలామందికి రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

గతంలో ముఖ్యమంత్రివర్యులు హైదరాబాదును ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని అదేవిధంగా అమరావతిలో విద్యాసంస్థలు పరిశ్రమలు ఔటర్ రింగ్ రోడ్డు వంటి అభివృద్ధి పనులు చేసి రాజధాని రూపురేఖలు మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వం పదికాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ ద్వారా 10సెంట్లు పైబడి ఉన్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులకు పెట్టుబడి ఆర్థిక సాయంగా ప్రతి సంవత్సరం రూ.20 వేలు అందజేయడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా మొదటి విడత ఖరీఫ్ సాగుకు రూ.7వేలు (అన్నదాత సుఖీభవ రూ.5వేలు, పిఎం కిసాన్ రూ.2వేలు) అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా రెండవ విడత రూ.7వేలు (అన్నదాత సుఖీభవ రూ.5వేలు, పిఎం కిసాన్ రూ.2వేలు) రబీ సాగుకు అందజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా వేసవి కాలంలో మూడవ విడత రూ.6వేలు (అన్నదాత సుఖీభవ రూ.4వేలు, పిఎం కిసాన్ రూ.2వేలు) చేయూత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నగదు ద్వారా రైతులు పెట్టుబడి సహాయం కోసం ఎవ్వరి మీద ఆధారపడకుండా ప్రభుత్వమే రైతుల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా రైతులు పెట్టుబడి తగ్గి దిగుబడి పెరిగేలా, మార్కెటింగ్ సౌలభ్యం పెంచడం ద్వారా వారు పండించిన పంటకు వారే ధర నిర్ణయించే స్థాయికి ఎదిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తోందన్నారు. జిల్లాలో ఉన్న 2,06,052 మంది రైతాంగానికి రూ.140.57 కోట్లు అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకాల ద్వారా నగదు విడుదల చేయడం జరిగిందన్నారు. ఖరీఫ్ సీజన్ లో 3.26 లక్షల హెక్టార్లలో ఎక్కువ శాతం వరి, మొక్కజొన్న వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో కృష్ణ నది జలాలు సమృద్ధిగా ఉన్నాయని వాటి ద్వారా సుమారుగా 5.98 లక్షల వేల ఎకరాల్లో సాగుకు సరిపడా కెనాల్ వ్యవస్థ నీరును సద్వినియోగం రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు యూరియా ఎక్కువ వాడటం వల్ల భూసారం దెబ్బతిని సూక్ష్మ పోషకాలు తగ్గిపోయి దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందన్నారు. వ్యవసాయ అధికారుల సలహా, సూచనలు పాటిస్తూ అవసరమైన మేరకు మాత్రమే యూరియా వాడాలన్నారు.

జిల్లాలో ఇప్పటి వరకే 22 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు రైతు సేవ కేంద్రాలు, మార్క్ఫెడ్, పాక్స్ ద్వారా అందజేయడం జరిగిందన్నారు. ఇంకనూ 3500 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యం ఉన్నాయన్నారు. వరి పంటకు యూరియా కేవలం రెండు లేక మూడు బస్తాలు వినియోగిస్తే సరిపోతుందని, అదికాక రైతులు అధిక మోతాదులో యూరియాను వినియోగించకుండా చూడాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకే నలభై డ్రోన్లు ఉన్నాయని, వాటితోపాటు రైతు గ్రూపులకు 40 ఇవ్వడం జరుగుతుందని వాటి ద్వారా పంటలకు వేగవంతంగా రసాయనాలను పిచికారి చేసే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 50 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేపట్టడం జరుగుతుందని దానిని లక్ష ఎకరాలకు పెంచేలా ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, రైతుల సహకారంతో ముందుకెళ్తున్నామన్నారు. పొలంలో వేసే పంట కంటే పొలం గట్ల మీద వేసే పంటల ద్వారా అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. నంద్యాల సన్నబియ్యానికి ప్రభుత్వం సరిపడా మద్దతు ధర ఇస్తున్నప్పటికీ రైతులు వర్షాలకు భయపడి వాటిని తక్కువ ధరలకు విక్రయించడం ద్వారా నష్టం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అందుకు రైతులు జిల్లాలో ఉన్న శీతల గిడ్డంగులలో వారి పంటలను నిలువ చేసుకొని అధిక దిగుబడి వచ్చినప్పుడు వాటిని విక్రయించేలా చూడాలని కలెక్టర్ రైతులకు సూచించారు.

అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ ద్వారా లబ్ధి పడని లబ్ధిదారులు కంగారు పడకుండా సచివాలయంలో దరఖాస్తులు ఇచ్చినట్లయితే వాటిని స్వీకరించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే ప్రతి రైతు ఈకెవైసి తప్పక చేయించుకొని ఉండాలన్నారు. అదేవిధంగా ఎన్పీసీఐ పోర్టల్ లో రైతుల బ్యాంకు ఖాతాకు ఆధార్ ట్యాగ్ అయ్యేలా చూసుకోవాలన్నారు. అందుకు రైతు సేవా కేంద్రాలు, బ్యాంక్ అధికారులు సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సుమారుగా 30వేల మంది రైతులకు సిసిఆర్సి కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. కౌలు రైతులు వారి పంటను ఈ-పంటలో కూడా నమోదు చేయించాలన్నారు. కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఒకేసారి పదివేల రూపాయలు జమ అవ్వడం జరుగుతోందన్నారు. వెబ్ ల్యాండ్ రికార్డ్స్ లో వారి పేరు ఉందో లేదో చెక్ చేసుకోవాలన్నారు. అందుకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న సమస్యలను పరిష్కరించి త్వరితగతిన నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పిఎం సూర్య ఘర్ పథకం క్రింద మిద్దె ఉన్న వారందరూ కూడా సోలార్ ఫలకలను ఏర్పాటు చేసుకోవాలని వాటి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక మినహాయింపు ఇవ్వడంతో పాటు బ్యాంకు రుణాలు కూడా మంజూరు చేయడం జరుగుతుందని వాటిని గ్రామస్తులు పూర్తిగా సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కలెక్టర్ గ్రామస్తులకు వివరించారు.

అనంతరం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలకు సంబంధించి 206052 మంది రైతులకు రూ.140.57 కోట్ల మెగా చెక్కును మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు.





లిఅన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకానికి సంబంధించి పలువురు రైతుల అభిప్రాయాలు.రైతులను ఆదుకున్న కృషివలుడు రాష్ట్ర ముఖ్యమంత్రి

నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన పి. జిక్రియా భాష తనకున్న ఎకరా పొలంలో వరి పండిస్తూ ఎంతో లబ్ధి పొందుతున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం ద్వారా నగదు జమ్మవ్వడం జరిగిందని, అంతేకాకుండా దీపం-2 పథకం ద్వారా గృహిణులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి రుణపడి ఉంటామన్నారు.


2)అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ అందడం చాలా సంతోషం

నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన సురేష్ తనకున్న 6 ఎకరాల భూమిలో వివిధ రకాల పంట పొలాలను పండిస్తూ లబ్ధి పొందుతున్నానని తెలిపారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక తోడ్పాటు మధ్యతరగతి రైతులకు ఎంతో చేయూతగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ పెన్షన్, దీపం పథకం ద్వారా ఎంతో లబ్ధి పొందడం జరుగుతోందన్నారు.

3) ప్రభుత్వ సాయం.......మరువలేనిది.

నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన పెద్ద నాగపుల్లయ్య తనకు ఉన్న ఒక్కటిన్నర పొలంలో పంట పొలాలు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ ద్వారా రూ.7వేలు జమ కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ నగదు ద్వారా పంట విత్తనాలు కొనుగోలు, ఇతర ఖర్చులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతు హర్షం వ్యక్తం చేశారు.

## అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.




**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఆగస్టు 02:**
సీఎం చంద్రబాబు చెప్పిన మాట ప్రకారం రాష్ట్రం అప్పుల్లో ఉన్న కూడా ఒకటవ తారీఖునే 3000 పింఛన్ నుండి 4000 పెంచడమే కాకుండా పంచడం కూడా జరిగిందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఆళ్లగడ్డ తాలూకా రైతులు గత వైసీపీ ప్రభుత్వంలో నీరు లేక చాలా ఇబ్బంది పడ్డారని గంగుల ప్రభాకర్ రెడ్డి నీటి పారుదల సలహాదారులుగా ఉన్న కూడా రైతులకు నీరు అందించలేకపోయాడని ఎమ్మెల్యేగా ఉన్నా కూడా రైతుల సమస్యలు పట్టించుకోలేదని. ఆరోజు కూడా నేను వెయ్యి మంది రైతులతో కలెక్టర్ ఆఫీస్ కు వెళ్లి తుంగభద్ర నుంచి నీరు తెప్పించానని రైతులకు భూమా కుటుంబం అంటే ఎంతో నమ్మకమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. తమ్ముడు లూటీ నాని ఈరోజు ప్రెస్ మీట్ పెట్టి ఏ పథకాలు ఇవ్వలేదు తల్లికి వందనం ఇవ్వలేదు అంటూ మాట్లాడడం జరిగింది నువ్వు ఏదైనా తెలుసుకొని మాట్లాడు ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతుంటే ఓర్వలేక మీరు ఇలా మాట్లాడుతున్నారు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.నంద్యాల జిల్లాలోనే ఎక్కువ రైతులు ఉన్న తాలూకా మన ఆళ్లగడ్డ తాలూకా అని అందుకే ఎక్కువ అమౌంట్ 29 కోట్ల రూపాయలు జిల్లాలోనే ఎక్కువ అమౌంట్ రావడం జరిగిందని రైతుల అకౌంట్లో వేయబోతున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

## అపుస్మ ఆధ్వర్యంలో ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు.

**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఆగస్టు 02:**
భారతీయులందరూ గర్వంగా తలెత్తుకొని సెల్యూట్ చేసే భారత జాతీయ పతాకం రూపకర్త ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కృష్ణాజిల్లా నివాసి తెలుగుజాతి కీర్తి కిరీటం పింగళి వెంకయ్య గారి 149వ జయంతిని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని కందుకూరు రోడ్డు వైపు ఉన్న ఐ డి ఎస్ హై స్కూల్ లో అపుస్మ కోశాధికారి మరియు కరస్పాండెంట్ వై ఎన్ చంద్రశేఖర్, స్కూల్ డైరెక్టర్ శ్రీమతి జానకి మరియు స్కూల్ ప్రిన్సిపల్ కే లింగారెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందం తో కలిసి పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాల అర్పించి వారిని స్మరించుకుంటూ పింగళి వెంకయ్య కి జై భారత్ మాతాకీ జై వందేమాతరం జై భారత్ అంటూ నినాదాలతో జాతీయ జెండాలతో ప్రదర్శిస్తూ సెల్యూట్ చేస్తూ దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ పింగళి వెంకయ్య గొప్ప దేశభక్తుడు స్వాతంత్ర సమరయోధుడు విద్యావ్యత్త రచయిత సైనికుడు వ్యవసాయదారుడు వందేమాతరం హెూమ్ రూల్ ఉద్యమ కారుడు 1921 సంవత్సరంలో విజయవాడలోని అఖిలభారత కాంగ్రెస్ మహాసభలో గాంధీజీ సూచనల మేరకు త్రివర్ణ పతాకం రూపొందించిన మహానేత పింగళి వెంకయ్య వారు రూపొందించిన త్రివర్ణ పతాకం స్వాతంత్ర్య ఉద్యమంలో దేశభక్తి స్వాతంత్ర్య చైతన్యాన్ని కలిగించింది. ఈ త్రివర్ణ పతాకాన్ని జాతీయ జెండాగా 1947 సంవత్సరం జూలై 22వ తేదీన భారత రాజ్యాంగ సభ ఆమోదించబడినది మన జాతీయ జెండా భారత దేశ సార్వభౌమాధికారాన్ని ఐక్యతను దేశభక్తి కి ప్రతీక ఇప్పటికైనా పింగళి వెంకయ్య దేశ సేవలను గుర్తించి భారతరత్న పురస్కారాన్ని అందించవలసినదిగా విన్నవించుకుంటున్నాం.



# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పై వైసిపి నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.

**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఆగస్టు 02:**
రుద్రవరం మండలం చిలకలూరి గ్రామ టీడీపీ నాయకుడు రజాక్ మాట్లాడుతూ మీ ఊరి పక్కన కిలోమీటర్ దూరంలో మా ఊరు ఉంది మా ఊరికి మీరు ఏం చేశారని నేను ప్రశ్నిస్తున్నాను. మీరు 5 సంవత్సరాలలో మా ఊరికి 18 లక్షల సిసి రోడ్లు ఇస్తే. ఈరోజు గెలిచిన సంవత్సరానికి 13 లక్షల సిసి రోడ్ల ఓపెనింగ్ కార్యక్రమం చేసి ప్రజలందరి చేత శభాష్ అనిపించుకుంది మా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ. మీరు చిన్న నాయకుల్ని ఎదగానియకుండా కావాలనే తప్పుడు కేసులు మాపై పెట్టి మూడు నెలల పాటు మా ట్రాక్టర్లు స్టేషన్లో పెట్టించినప్పుడు అధికారంలో లేకున్నా కూడా. నేనున్నాను మీకంటూ ముందుకు వచ్చిన ఘనత మా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ది అని తెలియజేసుకుంటున్నాను. మీరు మాపై కేసులు పెట్టడం నిజం కాదని మీరు నిరూపించగలరా.?
టిడిపి నాయకులు మాట్లాడుతూ కొత్తగా ఎవరికో ఏదో పదవి ఇచ్చారు దాన్ని అడ్డుపెట్టుకొని ఏదో




మాట్లాడుతున్నారు. మా ఎమ్మెల్యే ను విమర్శించే స్థాయి మీది కాదు అని మేము అంటున్నాము. మొన్నటిదాకా మా పిన్ని మా బాబాయ్ వాళ్ల వల్లనే నేను రాజకీయాలు నేర్చుకున్న అన్నారు. ఇది ఈరోజు మీరు గంగుల వాళ్ళ దగ్గరికి వెళ్లి మా బాబాయ్ గొప్ప అని చెప్పుకుంటారా అని మేము అడుగుతున్నాము.
చంద్రబాబు ప్రవేశపెట్టిన %P%4 విజన్ లో భాగంగా ఏమైనా మిమ్మల్ని గంగుల ప్రభాకర్ రెడ్డి దత్తతకు తీసుకున్నారా సొంత కొడుకు కంటే ఎక్కువగా మిమ్మల్ని చూసుకుంటున్నారని మేము ప్రశ్నిస్తున్నాము.
మాజీ ఎమ్మెల్యే నేను ఏదో అభివృద్ధి చేశాను కొత్తపల్లిలో స్కూల్ కట్టాను సచివాలయం కట్టాను ఆర్ బి కే కట్టాను అంటూ మాట్లాడుతున్నారు ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వం అమల్లో పెట్టిన భాగంగానే చేయడం జరిగిందని మేము చెబుతున్నాము.అభివృద్ధి అంటే పచ్చగా ఉన్న ఆళ్లగడ్డను గెలిచిన మొదటి సంవత్సరంలోనే ఓబులంపల్లి వద్ద యురేనియం తవ్వకాలు చేయాలని మిషనరీని తీసుకొని వస్తే దానివల్ల ప్రజలకు ఇబ్బంది జరుగుతుందని అడ్డుకున్న వ్యక్తి మా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియఈరోజు గెలిచిన మొదటి సంవత్సరంలోనే ప్రజలకు అవసరమని ఉయ్యాలవాడ మండలం గోవింద పల్లె వద్ద సోలార్ ప్లాంట్ ఓపెన్ చేసిన ఘనత మా ఎమ్మెల్యే ది. చెడు జరుగుతుంటే అడ్డుకోవాలి కానీ మంచి జరుగుతుంటే అడ్డుకునే వాళ్లను మిమ్మల్ని చూస్తున్నామని. ప్రజలందరూ నవ్వుకుంటున్నారని టిడిపి నాయకులు పేరూరు రామ్ నాథ్ రెడ్డి. చిలకలూరు రజాక్. కోటపాడు రాం పుల్లయ్య. గుబగుండం మెట్ల భాస్కర్ పాల్గొనడం జరిగింది.

# మాకొద్దు బాబు ఈ స్మార్ట్ మీటర్లు.. ఈ దోపిడీ మేము భరించలేం.

## ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 02:** ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ స్మార్ట్ మీటర్లు వద్దు ఈ దోపిడీ మాకొద్దు అంటూ గాంధీ చౌక్ నుంచి నడిగడ్డ,నాభి నగర్, ఆత్మకూరు బస్టాండ్ ఏరియా, జుమ్మా మసీద్, ఏరియా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పుల్లా నరసింహులు, ముస్లిం జేఏసీ నాయకులు అబులైజ్ వెల్ఫేర్ పార్టీ కన్వీనర్ ఆన్సర్ భాష , డివైఎఫ్ఐ కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన ఈ స్మార్ట్ మీటర్ల వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వార్డులలో తిరగడం జరిగింది ,అయితే ప్రజలు మాత్రం స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తున్నారు. ఈ స్మార్ట్ మీటర్లు మాకొద్దు బాబు అంటున్నారు. కరెంట్ బిల్లులు గతంలో కంటే వేల రూపాయలు ఎక్కువ వస్తున్నాయని వారు అన్నారు, ఈ స్మార్ట్ మీటర్లు ప్రజలను భయపడించి బిగిస్తున్నారని వారు అన్నారు. ఈ స్మార్ట్ మీటర్ల వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ప్రజా అభిప్రాయ సేకరణ లేకుండా బలవంతంగా స్మార్ట్ మీటర్స్ బిగించి ఇబ్బందులు పడేటట్లు చేస్తున్నారని వారు ఉన్నారు. కాబట్టి స్మార్ట్ మీటర్లను బిగించవద్దు అదేవిధంగా ఇప్పటికే ప్రజలు విద్యుత్ చార్జీలు పెరిగి కట్టలేక ఇబ్బందులు పడుతుంటే ములిగే నక్క పై తాటికాయ పడ్డట్టు ఈ ప్రభుత్వాలు ఆదానికి ఊడిగం చేస్తున్నాయని అన్నారు, తక్షణమే ప్రజల పైన భారాలు లేకుండా స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని అలాగే బిగించిన స్మార్ట్ మీటర్లను కూడా తీసివేయాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, హరి సురేష,నరసింహ అంకారావు,తదితరులు పాల్గొన్నారు.

# నాటకారంగ ప్రముఖులుగా విశేష సేవలందించిన బళ్లారి రాఘవాచార్యులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఆగస్టు 02:**
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు బళ్లారి రాఘవాచార్యులు జన్మదిన సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి గారు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.
నాటకరంగం నందు మరియు ప్రముఖ న్యాయవాదిగా బళ్లారి రాఘవాచార్య విశేష సేవలు అందించారు.
ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బళ్లారి రాఘవ 1880 ఆగస్టు 2వ తేదీన అనంతపురం జిల్లా తాడిపత్రి నందు నరసింహచారి శేషమ్మ దంపతులకు జన్మించారు. రంగస్థలం నాటకంలో వైవిధ్యమైన పాత్రలు ధరించి పరిణితి చెందిన కళాకారుడుగా గుర్తింపు పొందారన్నారు.
నాటకరంగం నందు మొదటి తరానికి కళామ్మతల్లి ముద్దుబిడ్డగా నేటితరం నటీనటులకు ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. రాయలసీమలో జన్మించిన రాఘవాచార్య రంగస్థలంలో తన నటనతో ఉన్నత




శిఖరాలను అధిరోహించారన్నారు. తెలుగు నాటకాలతో పాటు ఆంగ్లము కన్నడ భాషలలో సైతం నాటకాలను ప్రదర్శించారని తెలిపారు. వృత్తిరీత్యా రాఘవాచార్యులు న్యాయవాది. తాను నమ్మిన సిద్ధాంతాల మేరకు న్యాయంగా ఉన్న కేసులను మాత్రమేచేపట్టి మంచి క్రిమినల్ లాయర్ గా పేరు అర్జించారు. ఆయన ప్రతిభను గుర్తించిన అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం పబ్లిక్



ప్రాసిక్యూటర్ గా నియమించింది. అంతేకాక రావు బహుదూర్ అనే బిరుదు కూడా ఇచ్చిందని డీఎస్పీ తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో నందు డిఎస్పీ తో పాటు ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి ,సూర్యమౌళి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్ ,సురేష్ బాబు, డిపిఓ అధికారులు ఖాదర్ వలీ, కవిత సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ జనరల్ సెక్రటరీగా క్రిష్ణారెడ్డి.

**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 02:**
మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన వైయస్సార్సీపి నాయకులు ఏవి. క్రిష్ణారెడ్డి రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పార్టీ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ జనరల్ సెక్రటరీగా పదవి అప్పజెప్పినందుకు వైయస్సార్సీపి పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. తన నియమకానికి సహకరించిన శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.



## జిల్లావ్యాప్తంగా ఫోక్సో కేసులలోని ముద్దాయిలకు కౌన్సిలింగ్.

**మీ కదలికలపై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుంది.**

**మీ ప్రవర్తన మార్చుకొని సమాజంలో మంచి పౌరులుగా జీవించాలి.**

**మహిళలు/చిన్నపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే రౌడీషీట్ ఓపెన్ చేయడంతో పాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరిక.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఆగస్టు 92:**
మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడిన ముద్దాయిలకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఫోక్సో కేసులలో ముద్దాయిలుగా ఉన్నవారందరికీ పోలీస్ అధికారులు నేడు



కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో గల ఫోక్సో కేసుల ముద్దాయిలను వారి వారి సబ్ డివిజన్ హెడ్ క్వార్టర్ నందు సమావేశపరచి స్టేషన్ ల వారీగా కేసుల వివరాలు అడిగి తెలుసుకుని పోలీస్ అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.
మహిళలు /బాలికల స్వేచ్ఛకు భంగం కలిగించేలా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్ , ఏదైనా అఘాయిత్యానికి పాల్పడిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.పోలీస్ వారు ఎప్పుడు పిలిచినా అందుబాటులో ఉండాలని,నిరంతరం శక్తి టీం బృందాలు, స్థానిక పోలీసులు మీ కదలికలపై నిఘా ఉంచడం జరుగుతుంది. వివిధ పోలీస్ స్టేషన్ లలో ఫోక్సో కేసులలో ముద్దాయిలుగా ఉన్నవారికి విచారణ అనంతరం న్యాయస్థానం 20 సంవత్సరాల జైలు శిక్ష జరిమాన విధించడం జరిగిందని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు తెలియజేశారు.
ఫోక్సో కేసులలో ముద్దాయిలుగా ఉన్న మీ పైన ఏదైనా చిన్న కంప్లైంట్ వచ్చిన కఠిన చర్యలు (రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం) జరుగుతుందని హెచ్చరించారు.మీ యొక్క ప్రవర్తనను మార్చుకొని మహిళలను/ బాలికలను గౌరవిస్తూ సమాజంలో మంచి పౌరులుగా మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని వచ్చేలా జీవించాలని పోలీస్ అధికారులు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన డోన్ శక్తి టీం బృందం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఆగస్టు 02:**
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు డోన్ శక్తి టీం బృందం మరియు సబ్ ఇన్స్పెక్టర్ మమత ఆధ్వర్యంలో డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లెం పల్లి గ్రామం నందు ప్రజలతో సమావేశం నిర్వహించి ప్రొజెక్టర్ ద్వారా ఫోక్సో కేసులు, సైబర్ క్రైమ్, మహిళలు చిన్నపిల్లలపై జరిగే నేరాలు, బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళల రక్షణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన శక్తి యాప్ మొదలగు వాటిపై వీడియోల రూపంలో ప్రజలకు సులువుగా అర్థమయ్యే విధంగా ప్రజలలో చైతన్యం తీసుకుని రావాలనే సదుద్దేశంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం సరదాగా చేసే పని జీవితాన్ని నాశనం చేస్తుందని అంతే కాకుండా ఒక వ్యక్తి యొక్క మెదడు చురుకుగా పనిచేయడం



తగ్గిపోయి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని దీనివల్ల ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా జైలు పాలు కావడంతో పాటు జీవితం నాశనం అయ్యే అవకాశం ఉందని కావున మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని తెలియజేశారు.
గడిచిన కాలంలో నగదు రూపేనా లావాదేవీలు జరిగేవి ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో పాటు సైబర్ క్రైమ్ నేరగాళ్ల చేతిలో పడి మోసపోవడం జరుగుతుంది. వ్యక్తి స్వీయ నియంత్రణ లేక అత్యాశకుపోయి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోతున్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 నెంబర్ కు గాని లేదా ఎన్ సి ఆర్ పి పోర్టల్ లో గాని ఫిర్యాదు చేయవచ్చునని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల రక్షణ కొరకు శక్తి యాప్ రూపొందించడం జరిగిందని ప్రతి మహిళ వారి మొబైల్లో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకొని ఆపద సమయంలో పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని శక్తి యాప్ గురించి అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని తెలియజేశారు. ఎవరైనా హత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.

# నంద్యాల జిల్లా సిపిఐ రెండో మహాసభలు విజయవంతం.

**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 02:**
మహాసభలకు సహాయ సహకారాలు అందించిన డోన్ పూర్వ ప్రముఖులకు కృతజ్ఞతలు సిపిఐ స్థానిక సిపిఐ నక్కి రామన్న కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య కోశాధికారి రాధాకృష్ణ నారాయణ వారు మాట్లాడుతూ..
ఈనెల 30 31 తేదీన డోన్ పట్టణంలో నంద్యాల జిల్లా రెండో మహాసభలు ఘనంగా జరిగింది కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ గాంధీ సర్కిల్ వరకు ర్యాలీగా బయలుదేరారు విప్లవ గేయాలు కోలాటాలు ఎర్ర సైన్యం కదం తొక్కారు.
ప్రతినిధుల మహాసభ ఈనెల 31 తేదీన మార్కెట్ యార్డు పక్కన క్రిస్టియన్ హాల్లో జరిగాయి.ఈ మహాసభలను విజయవంతం కోసంతోడ్పాటు అందించిన పూర్వ ప్రముఖ లకు పారిశ్రమ వేతలకు వ్యాపారస్తులకు పార్టీ సానుభూతిపరులకు




ఉద్యోగస్తులకు మీడియా ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం మహిళా సంఘం చేతి వృత్తిదారుల సంఘం అనుబంధ సంఘాల నాయకులు ఈ మహాసభలకు విజయవంతం తోడ్పాటు అందించి విజయవంతంగా చేసినందుకు మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడుకృతజ్ఞతలు తెలిపారు. డోన్ పట్టణంలోనే సిపిఐ జిల్లా రెండో మహాసభలు ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ.. ఈ మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించామని వారన్నారు.కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి ముస్లింల పైన దళితుల పైన మహిళల పైన రోజురోజుకీ దాడులు జరుగుతున్నాయని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం పేదలకు గ్రామీణ ప్రాంతాలకు మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలకు రెండు సెంట్లు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చావు సంవత్సరం కావస్తున్న ఇంతవరకు అమలు చేయకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారన్నారు. పేదల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసే భారత కమ్యూనిస్టు పార్టీ పేదలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకుంటే నిరాహార దీక్ష చేస్తామని పోరాటాలని ఉధృత చేస్తామని ఈ మహాసభలను లో కార్యచరణ రూపొందించామని అన్నారు.ఈనెల 5వ తేదీన స్మార్ట్ మీటర్ల వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు సిద్ధం కావాలని వారన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మోటా రాముడు సిపిఐ మండల కార్యదర్శి నారాయణ సిపిఐ ప్యాపిలి మాజీ మండల కార్యదర్శి వెంకటేశు పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పృథ్వీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 5 నుండి ఆన్లైన్ వర్కు చేయలేం.

**-అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ**




**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 02:** అంగన్వాడి సెంటర్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పోషణ ట్రాకర్ బాల సంజీవని యాపు అమలుకు సపోర్టు చేయకపోవడం వలన ఆగస్టు 5వ తేదీ నుండి ఆన్లైన్ వర్కు నిలిపివేస్తున్నామని డోన్ సిడిపిఓ సెమి షాద్ బేగం కి మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా అంగానీ వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేబా రాణి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు జయ లక్ష్మీ, సులోచన ప్రాజెక్టు నాయకురాలు రామత్ బీ, సుమలత, సుభద్ర తెలిపారు. లబ్ధిదారులకు ఫోటో క్యాప్సర్ ఓటిపి ఎఫ్.ఆర్.ఎస్ ద్వారానే సరుకులు పంపిణీ చేయాలని పెట్టిన నిబంధనను అమలు చేయటానికి అనేక ఇబ్బందులు వస్తున్నాయి. సరుకులు అన్నీ ఒకసారి గా రావటం లేదు నెట్ సిగ్నల్ లేకపోవడం సర్వర్లు పనిచేయకపోవడం వలన లబ్ధిదారులందరూ ఇబ్బందులు పడుతున్నారు. అన్ని యాప్ లు కలిపి ఒకే యాప్ గా మార్పు చేయాలని ఎఫ్ ఆర్ ఎస్ ఇన్ అవుట్ రద్దు చేయాలని సెంటర్ నిర్వాణకు ట్యాబులు ఇవ్వాలని 5జి నెట్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బసవతారకం ఆస్పత్రికి 13న శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన బాలకృష్ణ






అమరావతి,**ఆగస్టు 02,ఆంధ్ర ప్రగతి** అమరావతిలో ఈ నెల 13న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు భూమిపూజ చేయనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణ ప్లాన్‌లను సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్.. బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు చెప్పారు. మూడు దశల్లో ఆస్పత్రి నిర్మాణం ఉంటుందన్నారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని బాలకృష్ణ తెలిపారు. హిందూపురంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు- చెప్పారు. భారీ ఎత్తున పరిశ్రమలు, అంతర్‌రాష్ట్ర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్టు- చెప్పారు.మహిళా సాధికారత ఆధారంగా తీసిన 'భగవంత్ కేసరి' సినిమాకు జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందని ప్రముఖ నటు-డు నందమూరి బాలకృష్ణ అన్నారు.

----------

# 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

## వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ


వారణాసి,ఆ**ఆగస్టు 02, జర్నలిస్టు జర్నీ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు. వారణాసి పర్యటనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు- శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కర్యక్రమంలో సిఎం యోగి తదితరులు పాల్గొన్నారు.

# అత్యారం కేసులో రేవణ్ణకు జీవిత ఖైదు



**బెంగళూరు,ఆగస్టు 02,ఆంధ్ర ప్రగతి** ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో మాజీప్రధాని దేవేగౌడ మనవడు, హాసన్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ కు జీవిత ఖైదు పడింది. దీంతోపాటు- రూ.10లక్షల జరిమానా విధిస్తూ బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. బాధితురాలికి రూ.7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవల విచారణను పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే.. రేవణ్ణను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. అంతకుముందు ఇదే కేసులో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని మాజీ ఎంపీ వేడుకున్నాడు. ఆ సమయంలో అతడు బిగ్గరగా ఏడ్చాడు. ఆగస్టు 1న తీర్పు ప్రకటించిన తర్వాత కూడా ప్రజ్వల్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరమూ వెక్కివెక్కి ఏడ్చాడు. కేఆర్ నగరకు చెందిన మహిళ 2024 ఏప్రిల్ 28న శెనరసీపుర ఠాణాలో ప్రజ్వన్ రేవణ్ణపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదు చేసింది. గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు (47) తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మరికొన్ని అత్యాచార కేసులు ప్రజ్వల్‌పై నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా 14 నెలలుగా ప్రజ్వల్ కారాగారంలో విచారణ ఖైదీగా ఉండగా తాజాగా శిక్ష ఖరారైంది. అత్యాచారం కేసులో శనివారం కోర్టు ఆయనకు ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించింది. అత్యాచారం, లైంగిక వేధింపులు, సాక్ష్యాలను నాశనం చేయడం, అత్యాచారానికి సంబంధించిన వీడియోలను సర్కిలేట్ చేయడం వంటి ఆరోపణలపై దోషిగా తేలడంతో రేవణ్ణకు జీవిత ఖైదుతోపాటు- కోర్టు రూ.10 లక్షల జరిమానా కూడా విధించింది. లైంగిక వేధింపులు, అత్యాచారం సమయంలో వీడియోలను రికార్డ్ చేశాడని.. ఎవరికైనా చెబితే ఆ వీడియోలను విడుదల చేస్తానని బెదిరించాడని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ





తిరుమల,**ఆగస్టు 02,ఆంధ్ర ప్రగతి** కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి తిరుమలకు చేరుకున్న ఆయన గాయత్రి నిలయంలో బస చేశారు. ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయంలోకి వెళ్లి, స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి మంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి దగ్గరుండి దర్శనం చేయించారు.

-------------

# మనసు పెడితే వృథా అరికట్టొచ్చు..

అమరావతి,**ఆగస్టు 02,ఆంధ్ర ప్రగతి**

**రా**త్రి పగలు తేడా లేకుండా రైతు 90 రోజులు కష్టపడి కంటికి రెప్పలా కాపాడితే తప్ప మెతుకు మన కంచంలోకి రాదు అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. ఈ మాట నీటి మూటగానే మారుతోంది. ప్రస్తుతం కంచంలో ఒక్క మెతుకు మిగల్చకుండా (వృధా చేయకుండా) తినేవారు చాలా తక్కువ మందే ఉంటున్నారు. ఒక ఇంట్లో ఏడాదికి 55 కిలోల ఆహారాన్ని చెత్త పాలు చేస్తున్నట్లు ఆహార వృధా సూచిక 2024 నివేదిక ఇచ్చింది. ఎంతమందికి ఆహారాన్ని దొరకకుండా వ్యవహరిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు ఇంక వివాహాలు శుభకార్యాల్లో వృధాకు అంతే లేకుండా పోతోంది....



## పొమ్మంటారు ఆ తర్వాత పడేస్తారు

చాలామంది భారీ స్థాయిలో వేడుకలు చేస్తుంటారు. భోజనం సమయంలో ఆకలంటూ ఒక రిద్దరు బిక్షాటన చేసే వారు వస్తే తరిమి కొడతారు. హాలులో కాకపోయినా కనీసం పక్కకు తీసుకెళ్లి పెట్టే ప్రయత్నం కూడా చేయరు. తీరా వేడుక ముగిసిపోయాక వందల మందికి సరిపడా ఆహారాన్ని వృధా చేస్తుంటారు. పండగల వేళ అన్నదానాల సమయంలోను భారీగా వృధా చేస్తుంటారు...... ఆహారాన్ని వృధా చేసేవారే కాదు వృధా చేయకుండా అవసరమైన వారికి స్వయంగా వెళ్లి అందించేవారు ఉన్నారు. ఫంక్షన్ లో మిగిలిన ఆహారాన్ని వృద్ధాశ్రమానికి తీసుకెళ్లి ఇలా స్వయంగా వడ్డించి అనాధల కడుపు నింపుతున్నారు....

## మిగిలితే మీరు తీసుకెళ్తారు

ఆహారాన్ని వృధా చేసేవారే కాదు ఆ వృధాతో వందలాది అనాధలు బిచ్చగాళ్ళు నిరాశ్రయులకు అందించి కడుపు నింపేవారు కోదాడ నియోజకవర్గం వ్యాప్తంగా అనేకమంది ఉన్నారు. బృంద%శీ%గా ఏర్పడి ఫంక్షన్ల నిర్వాహకులను సంప్రదిస్తూ ఆహారం మిగిలితే తమకు సమాచారం అందించాలంటూ చెప్పివెళ్లుతారు వారే డబ్బాలు తీసుకెళ్లి ఆహారాన్ని సేకరించి అనాధలకు అందిస్తూ మానవత్వం చాటుతుంటారు....

## చిన్న మెలకువలతో పొదుపు

ఫంక్షన్ లో గొప్పలకు పోయి 50 60 రకాల వండుతున్నారు. అవసరమైన ఐటమ్స్ ను తగ్గిస్తే మేలు అతిథుల సంఖ్యను అంచనా వేసుకొని ఎంత సరిపోతుందో అంతే వాడుకోవాలి. ఇళ్ల లో ఫంక్షన్ లో ప్లేట్లు సైజు తగ్గిస్తే మేలు ఇంట్లో కుటుంబ సభ్యుల లెక్క ప్రకారమే వండాలి ఇంట్లో ఫ్రిజ్ నిండా కూరగాయలుంటాయి తక్కువ వ్య వధిలో పాడయ్యే వాటిని ముందుగా వండుకోవాలి. తద్వారా కూరగాయల ప్రధాను అరికట్టవచ్చు ఫంక్షన్ లో మిగిలిన ఆహారాన్ని తీసుకెళ్లి పంచె సేవా సంస్థలు ఉన్నాయి. వాటికి ఫోన్ చేసి మిగిలిన వంటకాలను ఇవ్వవచ్చు.

# ఏ మాత్రం ఎక్కువైనా ఆరోగ్యం గుల్ల...

అమరావతి,**ఆగస్టు 02,ఆంధ్ర ప్రగతి**

మండలంలో ఔషధాల వినియోగం విచ్చలవిడిగా పెరిగిపోతోంది. కొందరు వైద్యులను సంప్రదించకుండానే సొంతంగా మాత్రాలను కొనుగోలు చేసి ఇష్టారాజ్యంగా వాడుతున్నారు. కొద్దిపాటి అనారోగ్య సమస్యలు కనిపించిన రక్తపోటు మధుమేహానికి పరీక్షలు చేయించుకోకుండానే అడ్డగోలుగా ఔషధాలు వినియోగిస్తున్నారు. ఈ కారణాలు భవిష్యత్తులో ఆరోగ్యం పై తీవ్ర దుష్ట ప్రభావం చూపుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



## మద్యానికి దూరంగా ఉండాలి

ఔషధాలు వాడే రోజుల్లో మద్యానికి దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు సాత్విక ఆహారం భుజించాలి మద్యం తాగి మాత్రలు తీసుకుంటే వ్యాధిని నయం చేయడానికి అవి పని చేయవు పైగా ఆ వ్యసనం మరిన్ని ఆరోగ్యం సమస్యలను సృష్టిస్తుంది. కొందరైతే వేగంగా మత్తు కలిగించే మాత్రలను ఔషధ విక్రయ కేంద్రాల్లో తెచ్చుకొని స్వీకరిస్తున్నారు. వైద్యులు సిఫారసూ చేస్తేనే మత్తు మాత్రలను ఇవ్వాలని ఔషధ విక్రయ కేంద్రాల యజమానులకు నిపుణులు సూచిస్తున్నారు.

## చిన్న జబ్బు పెద్ద ముప్పు

కొందరు చిన్న పాటి ఒంటి నొప్పులు జలుబు దగ్గు జ్వరం వంటి లక్షణాలు ఉన్న మందుల దుకాణాలను ఆశ్రమిస్తున్నారు. స్వల్ప ఆరోగ్యంతో బాధపడేవారు తరచూ ఔషధాలు తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. తద్వారా కాలేయం మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదము%శీ%టుందని చెబుతున్నారు. స్వల్పంగా జ్వరం వచ్చినా నొప్పులతో బాధపడినా వైద్యులను సంప్రదించి వారి సిఫారసుతోనే మాత్రలు వేసుకోవాలని నిపుణులు పేర్కొంటున్నారు.

## ఆహారం నీళ్లు..

మాత్రలు వేసుకునేవారు ఆహారం నీళ్లు తీసుకునే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రక్తపోటు ఉన్నవారు మాత్రలు వేసుకునేటప్పుడు నీరు తగినంతగా త్రాగాలి లేకుంటే మూత్రపిండాలు దెబ్బతినే అవకాశాలు ఉంటాయి అధిక రక్తపోటు బాధితులకు నీరు శరీరంలోని ఆయా వ్యవస్థలను నియంత్రించే ఔషధాల పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు మాత్రలు వేసుకునే వేళ పోషకాహారం తీసుకోవాలి దీనివల్ల ఆరోగ్యానికి ఎలాంటి ముప్పు తలెత్తదు..

## అనవసరంగా తీసుకోవద్దు

### వైద్యాధికారులు

అనవసరంగా మందు బిల్లలు తీసుకోవడం తగదు సొంత నిర్ణయంతో ఔషధాలు తీసుకోవడం వల్ల భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి వైద్యుల సిఫారస్ మేరకు వారు సూచించిన మోతాదులోనే మాత్రలు వేసుకోవాలి సొంత వైద్యం ఎప్పటికైనా ముప్పే అని ప్రతి ఒక్కరు గుర్తించాలి.

# సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

**కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు**

**నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రే-టెడ్ భవనాలు**

**గచ్చిబౌలిలో భవన శంకుస్థాపనకు ఏర్పాట్లు**

**రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి**




హైదరాబాద్,,**ఆగస్టు 02,ఆంధ్ర ప్రగతి** ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీ కరించడంతో పాటు- కార్పోరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అంతిమంగా ప్రజల సంతృప్తే ప్రధానమనే అంశాన్ని దృష్టిలో పెట్టు-కొని పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నాలుగు లేదా ఐదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టు-కొని ఒకే చోట ఇంటిగ్రే-టె-డ్ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు గాను మూడు చోట్ల , మేడ్చల్ జిల్లాలో 12కు గాను మూడు చోట్ల, సంగారెడ్డి , పఠాన్‌చెరువు కలపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కార్పోరేట్ స్థాయిలో ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఇందుకు అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి గ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటగా హైదరాబాద్‌లోని గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను, గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటిగ్రే-టె-డ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటు-ందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి ఈ బిల్డింగ్ నమూనాకు తుది రూపునిస్తామని, వీలైనంత త్వరితగతిన ఈ భవనానికి శంకుస్థాపన చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

---------------------

# మా మధ్య ఎమోషన్స్ తెగిపోయాయి

**• లేషన్‌షిప్‌లో కాంప్రమైస్ అవ్వడం చాలా ముఖ్యం • విడాలకుపై తొలిసారి స్పందించిన చాహల్**



టీమ్ఇండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ ఎట్టకేలకు ధన శ్రీ వర్మతో విడాకుల విషయంపై మాట్లాడాడు. రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న చాహల్ తన విడాకులకు గల కారణాలు వెల్లడించాడు. ఈ నిర్ణయం ఒక్కరోజులో తీసుకుంది కాదని, చాలా ఆలోచించిన తర్వాతే తాను ధన శ్రీతో విడిపోయినట్లు చెప్పుకొచ్చాడు."వివాహ బంధానికి స్వస్తి చెప్పి, విడాకులు తీసుకోవాలన్న ఆలోచన మా ఇద్దరికీ ఉండేది. అయితే ఈ విషయం ఆఖరి వరకూ గోప్యంగానే ఉంచాలని నిర్ణయించుకున్నాం. మా పర్సనల్ లైఫ్ గురించి బయట పెట్టకూడదనే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాం. అంతేకాదు మా ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నప్పటికీ చాలాకాలం బయటి ప్రపంచానికి భార్యాభర్తలుగానే కనిపించాం"" మేమిద్దరం మా పర్సనల్ కెరీర్‌లో సక్సెస్ కావాలని అనుకున్నాం. అందుకే రిలేషన్‌షిప్‌కు ప్రాధాన్యం ఇవ్వలేకపోయాం. మా మధ్య ఎమోషన్స్ తెగిపోయాయి. ఇద్దరి ఆశయాలు, ఆలోచనలు, వ్యక్తిత్వాలు ఒకే మార్గంలో లేనప్పుడు రిలేషన్‌షిప్‌పై ఎఫెక్ట్ పడుతుంది. రిలేషన్‌షిప్‌లో కాంప్రమైస్ అవ్వడం చాలా ముఖ్యం. ఒకరు కొపంగా ఉన్నప్పుడు, ఇంకొకరు సైలెంట్‌గా వాళ్లు చెప్పింది వినాలి. ఒక్కోసారి ఇద్దరి వ్యక్తుల వ్యక్తిత్వాలు మ్యాచ్ అవ్వవు"కెరీర్‌లోపై సీరియస్‌గా ఉన్నప్పుడు భాగస్వామికి సమయం ఇవ్వడం కష్టం అవుతుంది. ఆ పరిస్థితులను మరొకరు అర్థం చేసుకోవాలి. నేను టీమ్ఇండియాకు ఆడుతున్నా, ఆమె తన ప్రొఫెషన్‌లో ఉంది. ఇలా 1-2 సంవత్సరాలు కొనసాగింది. ప్రతీ ఒక్కరికీ తమ కెరీర్‌లో పర్సనల్ గోల్స్ ఉంటాయి. ఓ భాగస్వామిగా ఇద్దరూ పరస్పరం మద్దతు ఇచ్చుకోవాలి. నువ్వు ఏదో సాధించాలని 18-20 ఏళ్లుగా కష్టపడుతుంటే, ఆ కలను రిలేషన్‌షిప్ కోసం వదులుకోకూడదు" అని చాహల్ పేర్కొన్నాడు.అలాగే ధన శ్రీతో విడిపోయిన తర్వాత తనను మోసగాడు అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేశారని చాహల్ గుర్తుచేసుకున్నాడు. ఆ సయమంలో కొన్నిసార్లు తనకు సూసైడ్ ఆలోచనలు కూడా వచ్చాయని తెలిపాడు. "డివోర్స్ తర్వాత చాలామంది నన్ను మోసగాడిగా అభివర్ణించారు. కానీ నేనెప్పుడూ ఎవరిని కూడా మోసం చేయలేదు. చాలా నమ్మకమైన వ్యక్తిని నేను. నాలాంటి వ్యక్తిని మీరు చూడరు. నా విషయంలో కొంతమందికి ఏం జరిగిందో మాత్రం నాకు తెలియదు. కానీ నన్ను తప్పుబట్టారు""చాలామంది విమర్శించారు కూడా. మోసగాడు అంటూ కామెంట్లు కూడా చేశారు. నాకు ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. వారితోనే కలిసి పెరిగాను. మహిళలను ఎలా గౌరవించాలనేది, నా తల్లిదండ్రులు నేర్పారు. నాకు సంస్కారం ఉంది. కానీ, నా పేరును ఇతరులతో లింక్ చేసి, వాళ్ల వ్యూస్ కోసం చాలా కథనాలు రాశారు. అలాంటి సమయంలో తీవ్ర ఒత్తిడికి గురయ్యా. రోజులో 2 గంటలే నిద్ర పోయిన సందర్భాలూ ఉన్నాయి. 45 రోజులపాటు కంటిమీద కునుకు లేదు. క్రికెట్ నుంచి విరామం తీసుకున్నా. దేనిపైనా ఏకాగ్రత పెట్టలేకపోయాను. దీంతో నా ఫ్రెండ్స్‌తో కొన్నిసార్లు సూసైడ్ ఆలోచనలు కూడా షేర్ చేసుకున్నా" అని చాహల్ చెప్పుకొచ్చాడు.

# 2025 ఆసియా కప్‌లో బుమ్రా ఆడటం కష్టమే



భారత క్రికెట్ జట్టు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంగ్లండ్‌తో జరుగుతున్న 5వ టెస్ట్ మ్యాచ్ ఆడటం లేదు. కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతున్న సిరీస్‌లోని కీలకమైన చివరి టెస్టులో బుమ్రా లేడు. వాస్తవానికి చివరి టెస్ట్ నుంచి అతడికి బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. బుమ్రా త్వరలో జరగనున్న ఆసియా కప్‌లో ఆడటం కష్టమేనని వార్తలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో నిర్వహిస్తున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో కేవలం 3 టెస్టులు మాత్రమే బుమ్రా అందుబాటులో ఉంటాడని సిరీస్ కు ముందే బీసీసీఐ స్పష్టం చేసింది. అందుకు తగ్గట్లుగానే స్టార్ పేసర్ మూడు టెస్టులు మాత్రమే ఆడాడు, రెండు టెస్టులకు అందుబాటులో లేడు. శుక్రవారం ప్రారంభమైన చివరి టెస్టు జట్టు నుంచి బుమ్రాను రిలీజ్ చేశారు. ముఖ్యమైన విషయం ఏంటంటే, కెన్నింగ్టన్ ఓవల్‌లో ప్రాక్టీస్ సెషన్‌కు కూడా బుమ్రా రాలేదు. ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ సైతం ఈ టెస్టు ఆడటం లేదు. కానీ బుమ్రాలా కాకుండా స్టోక్స్ తన జట్టుతోనే ఉన్నాడు. ఆల్ రౌండర్ ప్రాక్టీస్ సెషన్‌లకు హాజరయ్యాడు. కానీ జస్ప్రీత్ బుమ్రా ఆ పని చేయలేదు.వర్క్‌లోడ్ కింద జస్ప్రిత్ బుమ్రా ఆసియా కప్ నుంచి సైతం దూరంగా ఉండే అవకాశం ఉంది. 2025 ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఆసియా కప్ ఫైనల్ సెప్టెంబర్ 29న జరుగుతుంది. ఆ వెంటనే అక్టోబర్ 2 నుండి వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. దాంతో బుమ్రాపై ఓవర్ లోడ్ ఉండకూడదని, టెస్ట్ సిరీస్ కోసం పేసర్ కావాలనుకుంటే ఆసియా కప్ నుంచి తనకు విశ్రాంతి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. "ఇది కష్టమైన నిర్ణయం అని చెప్పవచ్చు. బుమ్రాకు టెస్ట్ క్రికెట్ అంటే ఇష్టం. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లు కూడా మనకు చాలా ముఖ్యం. టీ20 విషయానికొస్తే జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు అందుబాటులో ఉంటాడు. ఇది టీ20 ప్రపంచ కప్ కోసం భారత్‌కు కీలకమైన సిరీస్ కానున్నాయి" అని న్యూస్ ఏజెన్సీ పీటీఐ వర్గాల సమాచారం అని రాసుకొచ్చింది. గత టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తరువాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సైతం పొట్టి ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు.ఈ నివేదికలో ఉటంకిస్తూ, "ఒకవేళ జస్ప్రీత్ బుమ్రా 2025 ఆసియా కప్ ఆడితే కనుక అహ్మదాబాద్‌లో జరిగే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉండడు. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ కోసం జట్టులో బుమ్రా అవసరం ఉంటుందని అందరికీ తెలుసు. అతను ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకుంటాడు. విండీస్ సిరీస్ వదులుకోవాలంటే ఆసియా కప్ లో బుమ్రాను చూడవచ్చు" అని పీటీఐ పేర్కొంది.

# సత్తాచాటిన భారత బౌలర్లు



**- ఇంగ్లాండ్ 247 ఆలౌట్**

ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య జరుగుతున్న ఐదో టెస్టు రసవత్తరంగా జరుగుతోంది. తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ ను నిలువరించిన భారత్.. తమ రెండో ఇన్నింగ్స్ ను మెరుగ్గా ప్రారంభించింది. శుక్రవారం రెండోరోజు ఆటముగిసేసరికి రెండో ఇన్నింగ్స్ లో భారత్ 18 ఓవర్లలో రెండు వికెట్లకు 75 పరుగులు చేసింది. విధ్వంసక ఓపెనర్ యశస్వి జైస్వాల్ సూపర్ ఫిఫ్టీ (49 బంతుల్లో 51 బ్యాటింగ్, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) సూపర్ టచ్ లో కనిపించాడు. క్రీజులో అతనితోపాటు నైట్ వాచ్ మన్ ఆకాశ్ దీప్ (4 బ్యాటింగ్) ఉన్నాడు. ఓవరాల్ గా ఇండియా ఆధిక్యం 52 పరుగులకు చేరుకుంది. ఓపెనర్ కేటఎల్ రాహుల్ (7), సాయి సుదర్శన్ (11) విఫలమయ్యారు. జోష్ టంగ్, గస్ అట్కిన్సన్ చెరో వికెట్ తీశారు. శనివారం మొత్తం బ్యాటింగ్ చేసి, వీలైనంత ఎక్కువగా టార్గెట్ ను ఇంగ్లాండ్ కు విధించాలని టీమిండియా భావిస్తోంది. అంతకుముందు ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 247 పరుగులకు ఆలౌట్ కాగా, ఇండియా 224 పరుగులు చేసింది. ఐదు టెస్టుల అండర్సన్- టెండూల్కర్ ట్రోఫీలో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. పేసర్లకు స్వర్గధామమైన ఈ వికెట్ పై బౌలర్లు శుక్రవారం పండుగ చేసుకున్నారు. రెండో రోజు ఏకంగా 16 వికెట్లు నేలకూలడం విశేషం. అంతకుముందు ఓవర్ నైట్ స్కోరు 204/6 తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇండియా.. మరో 20 జోడించి మిగతా నాలుగు వికెట్లు కోల్పోయింది. కరుణ్ నాయర్ తన అర్ద సెంచరీకి మరో ఐదు పరుగులు జోడించి ఔటవగా, గస్ అట్కిన్సన్ భారత లోయర్ ఆర్డర్ ను కకావికలం చేశాడు. వాషింగ్టన్ సుందర్ (26)లతోపాటు మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణను ఔట్ చేసి, ఫైఫర్ పూర్తి చేసుకున్నాడు. దీంతో భారత ఇన్నింగ్స్ 224 పరుగుల వద్ద ముగిసింది. మిగతా బౌలర్లలో జోష్ టంగ్ కు ఒక వికెట్ దక్కింది. తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ అదిరే ఆరంభం దక్కింది. ఓపెనర్లు జాక్ క్రాలీ (64), బెన్ డకెట్ (43) జట్టుకు శుభారంభాన్నిచ్చారు. తొలి వికెట్ కు వేగవంతంగా ఆడి 77 బంతుల్లోనే 92 పరుగులు జోడించారు. అయితే డకెట్ వికెట్ తీసిన ఆకాశ్ దీప్ బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత ప్రసిధ్ నాలుగు, సిరాజ్ మూడు వికెట్లతో చెలరేగి ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్ ను దెబ్బ తీశారు. మిడిలార్డర్ బ్యాటర్ హేరీ బ్రూక్ అద్భుతమైన ఫిఫ్టీ (53)తో చెలరేగడంతో ఇంగ్లాండ్ కు 23 పరుగుల ఆధిక్యం దక్కింది. ఈ మ్యాచ్ లో కేవలం ముగ్గురు పేసర్లు మాత్రమే బరిలోకి దిగగా, వారే ఇంగ్లాండ్ ఆలౌట్ చేయడం విశేషం. ఇక ఇంగ్లాండ్ వెటరన్ పేసర్ క్రిస్ వోక్స్ గాయం కారణంగా ఈ టెస్టులో అందుబాటులో ఉండటం లేదు. దీంతో ముగ్గురు పేసర్లతోనే ఇంగ్లాండ్.. రెండో ఇన్నింగ్స్ లో బౌలింగ్ చేయించనుంది. ఇక వీలైనంత ఎక్కువ పరుగులు చేసి, ఇంగ్లాండ్ కు కాస్త కష్ట సాధ్యమైన టార్గెట్ నిర్దేశించాలని టీమిండియా పట్టుదలగా ఉంది. అలాగే ఈ మైదానంలో అత్యధిక ఛేదన 263 కావడం విశేషం. ఇంగ్లాండ్ కు అంతకంటే ఎక్కువ టార్గెట్ విధించాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.

# సచిన్ రికార్డును బద్దలు కొట్టిన జో రూట్



ఇంగ్లండ్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ జో రూట్ భారత్‌తో జరుగుతున్న ఓవల్ టెస్ట్‌లో ఒక గొప్ప రికార్డును సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం 29 పరుగులు మాత్రమే చేసినప్పటికీ, టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నాడు. స్వదేశంలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు. ఓవల్ టెస్ట్‌లో రూట్ తన కెరీర్‌లో 84వ హోమ్ టెస్ట్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్‌లో 29 పరుగులు చేయడం ద్వారా అతను స్వదేశంలో మొత్తం 7224 పరుగులు పూర్తి చేశాడు. సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో ఆడిన 94 హోమ్ టెస్ట్‌లలో 7216 పరుగులు చేశారు. ఈ గణాంకాలతో రూట్ ఇప్పుడు హోమ్ టెస్ట్‌లలో అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు.ఈ జాబితాలో రూట్ కంటే ముందు ఉన్నది కేవలం ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ మాత్రమే. పాంటింగ్ 92 హోమ్ టెస్ట్‌లలో 7258 పరుగులు సాధించాడు. ఓవల్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో రూట్ గనుక మరో 35 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేస్తే, అతను పాంటింగ్‌ను కూడా అధిగమించి, కొత్త ప్రపంచ రికార్డును సృష్టిస్తాడు.ఓవల్ టెస్ట్ మ్యాచ్ విషయానికి వస్తే, భారత్ రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది.

# కోహ్లీ రికార్డును బద్దలు కొట్టిన శుభ్‌మన్ గిల్



ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ నుంచి టీమ్ఇండియా కెప్టెన్‌గా ఎంపికైన శుభ్‌మన్ గిల్.. ఆటగాడిగానూ తన ఆటతో రికార్డులు బద్దలు కొడుతున్నాడు. ఓవల్ వేదికగా జరుగుతున్న ఐదో టెస్టులో పరుగుల జాబితాలో భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీని అధిగమించాడు. ప్రస్తుతం జరుగుతున్న అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ ప్రదర్శన అసాధారణమైనది. ఈ సిరీస్‌లో గిల్ ఇప్పటివరకు 722 పరుగులు చేయగా.. యావరేజ్ 90గా ఉంది. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన ఒకే మ్యాచ్‌లో అతని రికార్డు బద్దలు కొట్టిన 430 పరుగులు చేసి.. అలన్ బోర్డర్‌తో పాటు రెండు ఇన్నింగ్స్‌లలో 150 కంటే ఎక్కువ పరుగులు చేసిన రెండవ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారతదేశం తరపున కెప్టెన్‌గా అత్యధిక పరుగులు చేసిన విరాట్ కోహ్లీ 2016 రికార్డును కూడా గిల్ బద్దలు కొట్టాడు. ఒకే సిరీస్‌లో అతను నాలుగు సెంచరీలు సాధించి, సునీల్ గవాస్కర్, డాన్ బ్రాడ్‌మాన్ వంటి దిగ్గజాల రికార్డులను సమం చేశాడు.ఈ సిరీస్‌లో గిల్ ఫామ్ భారతదేశానికి చాలా కీలకంగా ఉంది. స్టార్ బ్యాట్స్‌మన్ కేఎల్ రాహుల్‌తో కలిసి, విదేశాల్లో టెస్ట్ సిరీస్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన తొలి భారతీయ పార్ట్‌నర్స్‌గా నిలిచారు. గత 50 ఏళ్లలో ఏ టీమ్ఇండియా బ్యాటింగ్ పార్ట్‌నర్స్ కూడా ఈ ఘనత సాధించలేదు. బ్యాటింగ్‌కు అనుకూలమైన పరిస్థితుల్లో బౌలర్లు ఇబ్బంది పడుతున్నప్పటికీ గిల్ నిలకడ భారతదేశాన్ని ఆటలో నిలిపాడు. ఇప్పుడు తాజాగా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పరుగుల జాబితాలో విరాట్ కోహ్లీని అధిగమించాడు కెప్టెన్ శుభ్‌మన్ గిల్.



# సాయి సుదర్శన్, బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం

ప్రస్తుతం ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ చివరి దశకు చేరుకుంది. ఓవల్ మైదానంలో జరుగుతున్న ఐదవ టెస్ట్ మ్యాచ్ లో ఇరు జట్ల మధ్య మాటల యుద్ధం, వాదనలు సర్వసాధారణంగా మారాయి. రెండో రోజు ఆటలో కూడా అదే పరిస్థితి కనిపించింది. సాయి సుదర్శన్, బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ ఘటన ఆ తర్వాత మ్యాచ్ లో మరింత ఉద్రిక్తతను పెంచింది.రెండో రోజు ఆట ముగింపులో టీమిండియా యువ బ్యాట్స్‌మెన్ సాయి సుదర్శన్, ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సాయి సుదర్శన్ అవుట్ అయి పెవిలియన్ వైపు వెళ్తున్నప్పుడు, డకెట్ ఏదో అనడంతో ఈ గొడవ మొదలైంది. ఓవల్ టెస్ట్ రెండో రోజు ఆట చివరి సెషన్‌లో, భారత రెండో ఇన్నింగ్స్ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 18వ ఓవర్‌లో, గస్ అట్కిన్సన్ బౌలింగ్‌లో సాయి సుదర్శన్‌ను ఎల్బీడబ్ల్యూగా అంపైర్ అవుట్ ఇచ్చాడు.సుదర్శన్ డీఆర్ఎస్ తీసుకున్నప్పటికీ, మూడో అంపైర్ కూడా అవుట్ అని నిర్ధారించాడు. దీంతో సాయి సుదర్శన్ నిరాశగా పెవిలియన్ వైపు నడుస్తున్నాడు. అదే సమయంలో, ఫీల్డింగ్ చేస్తున్న బెన్ డకెట్ సాయి సుదర్శన్‌ను ఉద్దేశించి ఏదో అన్నాడు. ఆ మాటలు విని సుదర్శన్ ఒక్కసారిగా వెనక్కి తిరిగి, డకెట్‌కు గట్టిగా బదులిచ్చాడు. ఆ తర్వాతే అతను పెవిలియన్‌కు వెళ్లాడు. వారి మధ్య సంభాషణ ఏమిటనేది స్పష్టంగా తెలియకపోయినా, ఈ సంఘటన మ్యాచ్‌లో ఉద్రిక్తతను మరింత పెంచింది. రెండో రోజు ఆటలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య చాలా వాదనలు జరిగాయి.ఓవల్ టెస్ట్‌లో భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ ఒక అరుదైన రికార్డును నెలకొల్పాడు. టెస్ట్ క్రికెట్‌లో 200 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. ఈ ఘనత సాధించిన భారతీయ బౌలర్లలో సిరాజ్ 19వవాడు. ఓవల్ టెస్ట్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి, భారత జట్టు తమ రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసి, ఇంగ్లండ్‌పై 52 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఈ ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ దూకుడుగా ఆడి, 49 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 51 పరుగులు చేసి నాటౌట్‌గా ఉన్నాడు. అతనితో పాటు నైట్‌వాచ్‌మెన్ ఆకాశ్‌దీప్ సింగ్ క్రీజులో ఉన్నాడు. మూడో రోజు ఆటలో జట్టును ముందుకు నడిపించే భారీ బాధ్యత ఇప్పుడు యశస్వి జైస్వాల్‌పై ఉంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక






# ఓజీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ విడుదల

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ అభిమానులను అలరించాయి ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ ఓజీ ఫైర్ స్టోర్మ్ ని విడుదల చేశారు మేకర్స్. థమన్ సంగీతం అందించిన ఈ పాటకు థమన్ ఎస్ , నజీరుద్దీన్ భరతరాజ్ , సిలంబరసన్ టిఆర్ (శింబు) , దీపక్ బ్లూ, రాజా కుమారి కలిసి పాడారు.



# అవార్డు గ్రహీతలకు చిరంజవి శుభాకాంక్షలు

71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హను-మాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు-' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో జాతీయ అవార్డ్ గ్రహీతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేశారు. 'తెలుగు టాలెంట్, తెలుగు సినిమాలు ఈసారి పదికి పైగా విభాగాల్లో అవార్డులు గెలుచుకోవడం చూసి ఎంతో గర్వంగా ఉంది.. ' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు. అలానే బాలయ్య నటించిన భగవంత్ కేసరి చిత్ర బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే తన పోస్ట్‌లో అవార్డులు గెలుచుకున్న వారికి సంబంధించిన లిస్ట్ కూడా పెట్టారు. తెలుగు సినిమా విజేతలకు ప్రత్యేక అభినందనలు. భారతీయ సినిమాకి ఈ అవార్డులు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని చిరు అన్నారు.

# రజినీ 'కూలీ' ట్రైలర్.. మాస్ తో వేరే లెవెల్!

గత ఏడాది వేట్టయాన్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రజినీ.. కూలీ మూవీతో ఇప్పుడు రానున్నారు. యంగ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ డ్రామాలో రజినీకాంత్ దేవా రోల్ లో కనిపించనున్నారు. గోల్డ్ స్మగ్లింగ్ బ్యాక్ డ్రాప్ లో సాగే కథతో తెరకెక్కుతున్న ఆ సినిమాను సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఆగస్టు 14వ తేదీ వరల్డ్ వైడ్ గా పెద్ద ఎత్తున విడుదల చేయనున్నారు. సినిమాలో అగ్రతారలంతా సందడి చేయనున్నారు. రజినీతో పాటు అన్ని ఇండస్ట్రీస్ కు చెందిన ప్రముఖ నటులు కనిపించనున్నారు. టాలీవుడ్ కింగ్ నాగార్జున నెగిటివ్ షేడ్స్ ఉన్న రోల్ లో నటిస్తున్నారు. పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ లో చిందులేయనున్నారు. బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ కూడా ఒక ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. శ్రుతి హాసన్, ఉపేంద్ర, కిషోర్ కుమార్, రెబా మోనికా జాన్, సత్యరాజ్, సాబిన్ సాహిర్, మహేంద్రన్, మోనిషా బ్లెస్సీ వంటి పలువురు నటీనటులు యాక్ట్ చేస్తున్నారు. యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న కూలీ మూవీ.. సెన్సార్ బోర్డు అధికారుల నుంచి %ా% సర్టిఫికెట్ అందుకుంది. ఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మేకర్స్




రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా పక్కాగా హిట్ అవుతుందని అంతా ఫిక్స్ అయ్యారు. అదే సమయంలో ఇప్పుడు మేకర్స్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రైలర్ దూసుకుపోతూ.. అందరినీ ఆకట్టుకుని సందడి చేస్తోంది. ఒకడు పుట్టగా.. ఎవడి చేతిలో చావాలనేది తలపై రాసి పెట్టి ఉంటది అంటూ నాగార్జున వాయిస్ ఓవర్ తో ట్రైలర్ స్టార్ట్ అయింది. ఆ తర్వాత శ్రుతి హాసన్, నాగార్జున, సాబిన్ సాహిర్, సత్యరాజ్ ను మేకర్స్ పరిచయం చేశారు. అప్పుడు తన మార్క్ నవ్వుతో రజినీ పవర్ ఫుల్ గా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత క్రేజీ డైలాగ్స్ తో అదరగొట్టారు సూపర్ స్టార్.

# చెప్పు తెగుద్ది.. అనసూయ స్ట్రాంగ్ వార్నింగ్



టాలీవుడ్ నటి, యాంకర్ అనసూయ కొందరు యువకులకు అసభ్య కామెంట్లు చేస్తే చెప్పు తెగుద్ది అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కపూరంలోని ఓ షాపింగ్‌మాల్ ఓపెనింగ్‌లో భాగంగా అక్కడికి వెళ్లిన అనసూయని కొందరు ఆకతాయిలు కామెంట్లు- చేయడం మొదలుపెట్టారు. దీంతో అనసూయ వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య కుటుంబసభ్యులను ఇలాగే కామెంట్లు- చేస్తే ఊరుకుంటారా. పెద్దవాళ్లకి మర్యాద ఇవ్వడం మీ ఇంట్లో నేర్పలేదా అంటూ అనసూయ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.



# బ్లాక్ అండ్ వైట్ అవుట్ ఫిట్.. సామ్ క్రేజీ లుక్

స్టార్ హీరోయిన్ సమంత గురించి నిత్యం ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంటుందన్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉండే అమ్మడు.. తరచూ తన లైఫ్‌కు సంబంధించిన అప్డేట్లు షేర్ చేసుకుంటూ ఉంటారు. తన ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటారు. కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తూ సామ్ సందడి వేరే లెవెల్ అనే చెప్పాలి. అదే సమయంలో ఆమె ఎక్కడ కనిపించినా.. అందుకు సంబంధించిన వీడియోస్ ఎప్పుడూ నెట్టింట ట్రెండ్ అవుతూనే ఉంటాయి. ఓ రేంజ్ లో చక్కర్లు కొడుతుంటాయి. ఫ్యాన్స్ ను ఆకర్షిస్తూ అలరిస్తుంటాయి. ఇప్పుడు మరో వీడియో అందరినీ ఆకట్టుకుంటోంది. ముంబైలోని బాంద్రా ఏరియాలో సామ్ కనిపించిన విజువల్స్ వైరల్ అవుతున్నాయి. చేతిలో కాపర్ బాటిల్, ఒక ఫైల్ తో హడావుడిగా కనిపించారు సామ్. ఆ తర్వాత వెంటనే కారు ఎక్కి వెళ్లిపోయారు. ఆ సమయంలో బ్లాక్ అండ్ వైట్ అవుట్ ఫిట్ లో ఉన్న సమంత.. హెయిర్ లీవ్ చేసి క్రేజీ లుక్ లో ఉన్నారు. దీంతో మేడమ్ సూపర్ అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు. కిర్రాక్ లుక్ సామ్ అంటూ నెటిజన్లు కొనియాడుతున్నారు. వింటేజ్ సామ్ ఈజ్ బ్యాక్ అంటూ కొందరు అభిమానులు సందడి చేస్తున్నారు. అదే సమయంలో ఇప్పుడు సమంత.. పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్ గా నిర్మాతగా డెబ్యూ మూవీ శుభంతో సందడి చేశారు. ఫస్ట్ మూవీతో పాస్ అయిన ఆమె.. సినిమాలో క్యామియో రోల్ లో కనిపించి మెప్పించారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు.

# నన్ను వాళ్ళు నాలుగైదుసార్లు ఆడిషన్స్ ఇచ్చినా రిజెక్ట్ చేసారు




అక్కినేని అందగాడు ఏఎన్నార్ కి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసినదే. అక్కినేని జాతీయ అవార్డులను ప్రతియేటా దేశంలోని ప్రతిభావంతులకు అందజేస్తున్నారు. ఇప్పటికే పలువురు బాలీవుడ్ తారలు ఈ పురస్కారాలను అందుకున్నారు. ఏఎన్నార్ చివరి చిత్రం %-%మనం%-%లో ఆయన నటన ఎప్పటికీ హృదయాలలో నిలిచిపోయింది. కెరీర్‌లో ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ అందించిన లెజెండరీ నటుడు ఏఎన్నార్ వారసత్వాన్ని నిలబెడుతూ, కింగ్ నాగార్జున పరిశ్రమ అగ్ర నటుడిగా, నిర్మాతగా చక్రం తిప్పుతున్నారు. అయితే దిగ్గజ నటులు ఏఎన్నార్, నాగార్జున అండదండలు తనకు ఉన్నా కానీ, సుమంత్ కెరీర్ పరంగా చాలా ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు. అక్కినేని ఫ్యామిలీ నుంచి నటవారసుడిగా ప్రవేశించినా ఆశించిన స్థాయి దక్కలేదు. ఇదిలా ఉంటే అతడు కంబ్యాక్ కోసం ఇప్పటికీ సిన్సియర్‌గా ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఇటీవలే %-%అనగనగ%-% అనే చిత్రంలో సుమంత్ నటించాడు. ఈ మూవీ అతడికి నటుడిగా మంచి పేరును తెచ్చిపెట్టింది. ఇక ఇదే హుషారులో అతడు బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటించి సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాడు. తాజా ఇంటర్వ్యూలో సుమంత్ ఇరుగు పొరుగు భాషల్లో అవకాశాల గురించి కూడా ప్రస్థావించాడు. అయితే తాను బాలీవుడ్ లో ఆడిషన్స్ ఇచ్చినా రిజెక్ట్ అయ్యానని సుమంత్ నిజాయితీగా చెప్పారు. నాలుగైదుసార్లు ఆడిషన్స్ ఇచ్చానని అయినా తిరస్కరణకు గురయ్యానని అన్నాడు. హిందీ భాషపై పట్టు లేకపోవడం వల్లనే రిజెక్ట్ అయ్యానని భావిస్తున్నట్టు తెలిపారు. అలాగే సినీనేపథ్యం ఉండటం వల్ల తేలిగ్గా అవకాశాలు దక్కించుకుంటాము కానీ, అవన్నీ ఒక దశ వరకే. ఆ తర్వాత నటులుగా నిరూపించుకోవాల్సి ఉంటుందని సుమంత్ అన్నారు.